దేశవ్యాప్తంగా పెరిగిన
## ఎల్పీజీ ధరలు



# ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

## నల్గొండలో హైటెన్షన్.. రామచందర్‌రావు హౌస్ అరెస్ట్


సంపుటి:01 | సంచిక:16 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం 2 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


ఉగ్రవాదంపై ప్రపంచం
# ఏకతాటిపై నిలవాలి



- ఉగ్రవాదానికి డబుల్ స్టాండర్డ్ ఉండకూడదని స్పష్టీకరణ
- టెర్రరిజాన్ని విధానంగా వాడే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలని పిలుపు
- ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక ఆయుధం కారాదని స్పష్టీకరణ
- పాక్ ప్రధాని షరీఫ్ సమక్షంలోనే మోదీ ఘాటు వ్యాఖ్యలు

కూటమి విజయాన్ని ఆపలేరు..
# ఆ పార్టీ భయపడుతోంది

మొగల్తూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం
ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం
స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతో కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆగ్రహం
ఏకగ్రీవాలను ప్రభుత్వమే ప్రోత్సహించిందని వెల్లడి
కానీ ఏకగ్రీవం అయితే టికెట్ ఇవ్వబోమని గొడ్డలి పార్టీ బెదిరిస్తోందని విమర్శలు



పశ్చిమగోదావరి, సెప్టెంబర్ 1: 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నోసార్లు నరసాపురం వచ్చానని..అనేక పాలనా సంస్కరణలకు నాంది పలికామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మొగల్తూరులో లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. తనకు మొగల్తూరు కొత్తేమీ వివరాలు2లో..

హైడ్రా కమిషనర్
# రంగనాథ్‌కు హైకోర్టు రిలీఫ్



కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను తొలగించాలన్న సింగిల్ జడ్జి
హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన హైడ్రా కమిషనర్
బదిలీ సూచనను సవాల్ చేసినట్లు సమాచారం
కోర్టు వ్యాఖ్యలపైనా న్యాయపరమైన అంశాలు
అప్పీల్‌పై హైకోర్టు స్పందనపై ఉత్కంఠ

**హైదరాబాద్, :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ వివరాలు2లో..

అధిష్ఠానం పిలుపు
## - ఢిల్లీకి కొండా సురేఖ

రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండా సుస్మిత
సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ
ఇప్పటికే మల్లు రవికి వివరణ ఇచ్చిన కొండా సురేఖ



# జీఎస్టీ వసూళ్లలో దూకుడు..

ఆగస్టులో 14.8% వృద్ధి
ఆగస్టులో రూ.1,99,853 కోట్ల జీఎస్టీ వసూళ్లు
గతేడాదితో పోలిస్తే ఇది దాదాపు 15 శాతం అధికం
దిగుమతులపై పన్నుల వసూళ్లు 29 శాతం పెరగడమే వృద్ధికి ప్రధాన కారణం




**ఢిల్లీ:**దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధి చెందుతున్నదనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకంగా నమోదయ్యాయి. ఆగస్టు నెలకు గాను జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,99,853 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 14.8 శాతం అధికం. ముఖ్యంగా దిగుమతులపై పన్నుల వసూళ్లు గణనీయంగా పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. ఈ మేరకు నేడు కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక గణాంకాలను విడుదల చేసింది.గత ఏడాది ఆగస్టులో జీఎస్టీ వసూళ్లు రూ.1,74,116 కోట్లుగా ఉండగా, ఈసారి దాదాపు రూ.2 లక్షల కోట్ల మార్కుకు చేరువయ్యాయి. అయితే, ఈ ఏడాది జులైలో నమోదైన రూ.2.11 లక్షల కోట్లతో పోలిస్తే ఆగస్టు వసూళ్లు కొంత తక్కువగా ఉన్నాయి. ఈ వృద్ధిలో దిగుమతుల నుంచి వచ్చిన జీఎస్టీ కీలక పాత్ర పోషించింది. దిగుమతులపై స్థూల జీఎస్టీ ఆదాయం ఏకంగా 29 శాతం పెరిగి రూ.62,604 కోట్లకు చేరింది. మరోవైపు, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ కూడా 9.3 శాతం వృద్ధితో రూ.1,37,249 కోట్లుగా నమోదైందిఅదే సమయంలో ఆగస్టు నెలలో ప్రభుత్వం చెల్లించిన రిఫండ్‌లు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 67.9 శాతం పెరిగి రూ.31,795 కోట్లకు చేరాయి. దీంతో రిఫండ్‌లను మినహాయించిన తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం రూ.1,68,057 కోట్లుగా ఉంది. ఇది గతేడాది నికర ఆదాయంతో పోలిస్తే 8.3 శాతం మాత్రమే ఎక్కువనికర వసూళ్లను విశ్లేషిస్తే.. కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం 22.3 శాతం వృద్ధితో వివరాలు2లో..

పులివెందులలో
# జగన్‌కు గ్రాండ్ వెల్‌కమ్

రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందుల చేరుకున్న జగన్
తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన వైసీపీ అధినేత
రేపు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొననున్న జగన్



**పులివెందుల:**వైసీపీ అధినేత జగన్ రెండు రోజుల పర్యటన నిమిత్తం పులివెందులకు చేరుకున్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీల్లో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆయన పులివెందుల చేరుకోగా... హెలిప్యాడ్ వద్ద పార్టీ నాయకులు, స్థానిక శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారుపర్యటనలో భాగంగా జగన్ భాకరాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహించారు. సొంత నియోజకవర్గం పులివెందులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తూ, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ రాత్రికి ఆయన పులివెందులలోని తన స్వగృహంలోనే బస చేయనున్నారు.రేపు ఉదయం 7.45 గంటలకు జగన్ ఇడుపులపాయకు బయల్దేరి వెళతారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన తాడేపల్లికి తిరుగు ప్రయాణం కానున్నారు.


# విద్యార్థులకు సుప్రీం ఊరట..

సెప్టెంబర్ 5న తలపెట్టిన ఢిల్లీ మార్చ్‌ను రద్దు చేసుకున్న సీజేపీ
సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల హామీ
ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు 3 నెలల్లో పరిహారం
ప్రభుత్వ హామీలకు కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్టు సీజేపీ స్పష్టీకరణ



గోదావరి తీర
# గ్రామాలకు భారీ నిధులు..

మరో రూ.100 కోట్లు మంజూరు



ఒకే వేదికపై భారత్,
# పాకిస్థాన్ ప్రధానులు

బిష్కెక్‌లో 26వ షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొన్న ప్రధాని మోదీ
ఇతర దేశాధినేతలతో కలిసి గ్రూప్ ఫొటోలో పాలుపంచుకున్న ప్రధాని
ఈ సందర్భంగా పాక్ ప్రధానితో కలిసి ఒకే వేదికపై కనిపించిన మోదీ
కిర్గిజ్‌స్థాన్ అధ్యక్షుడితో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం కృషి చేయాలని ఎస్‌సీఓ సభ్యులకు పిలుపు



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం 2 సెప్టెంబర్ , 2026
www.trinetnews.com

### ఉగ్రవాదంపై ప్రపంచం
## ఏకతాటిపై నిలవాలి

కిర్గిజిస్థాన్ : ఉగ్రవాదంపై భారత్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (రాజూ) 26వ శిఖరాగ్ర సమావేశంలో ఉగ్రవాదాన్ని పెంచే పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ గట్టి సందేశం ఇచ్చారు. ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని, దీని విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు అవకాశం ఉండకూడదని పిలుపునిచ్చారు'ఉగ్రవాదానికి నిధులు అందించడం, యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం, నియామకాలు చేపట్టడం, ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి మొత్తం వ్యవస్థను కూల్చివేయాలి. ముఖ్యంగా ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తూ, ఉగ్రమూకలకు మద్దతునిచ్చే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలి. ఉగ్రవాదం ఎవరికీ వ్యూహాత్మక సంపద కారాదని తేల్చిచెప్పాలి. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో అన్ని దేశాలు ఒకే వైఖరితో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది' ప్రధాని మోదీ స్పష్టం చేశారునేటికాలం దేశాల మధ్య పరస్పర అనుసంధానం కారణంగా ప్రపంచంలో భద్రతా పరిధి మరింత పెరిగిందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం అందుకు నిదర్శనమని చెప్పారు. ఆ ప్రాంతంలో మొదలైన ఘర్షణ అక్కడికే పరిమితం కాలేదని, ఇంధన భద్రత, సముద్ర వాణిజ్యం, సరఫరా గొలుసులు ప్రభావితమయ్యాయని మోదీ గుర్తు చేశారు.సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మరోసారి సూచించారు. అమెరికా–ఇరాన్ యుద్ధం , ఉక్రెయిన్–రష్యా యుద్ధం నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సదస్సులో మోదీ, పాకిస్థాన్ ప్రధాని షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పాల్గొన్నారు. బెలారస్, కజక్‌స్థాన్, ఉజ్బెకిస్థాన్, తజికిస్థాన్ దేశాల అధ్యక్షులు హాజరయ్యారు.

## అధిష్ఠానం పిలుపు - ఢిల్లీకి కొండా సురేఖ

తెలంగాణ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మంత్రి కొండా సురేఖ అంశం ఉత్కంఠను రేపుతున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల నేపథ్యంలో సురేఖ హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన అత్యవసర పిలుపు మేరకు ఆమె హస్తిన బాట పట్టారు. ఈ పర్యటనలో భాగంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సురేఖ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అలాగే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసేందుకు కూడా ఆమె అపాయింట్‌మెంట్ కోరారు.ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిలను ఉద్దేశించి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సొంత పార్టీ ముఖ్యమంత్రిపైనే విమర్శలు గుప్పించడాన్ని తీవ్రంగా పరిగణించిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ... ఆ వ్యాఖ్యలపై తక్షణమే వివరణ ఇవ్వాలంటూ మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కమిటీ ఛైర్మన్ మల్లు రవికి ఆమె ఇప్పటికే తన వివరణను సమర్పించారు. కొండా సురేఖ ఇచ్చిన వివరణతో పాటు, వనపర్తి వ్యవహారంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై రూపొందించిన సమగ్ర నివేదికను టీపీసీసీ నేరుగా అధిష్ఠానానికి పంపించింది. అధిష్ఠానం వద్దకు నివేదికలు చేరిన వెంటనే కొండా సురేఖకు ఢిల్లీ నుంచి పిలుపు రావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. క్రమశిక్షణ ఉల్లంఘన అంశంలో కాంగ్రెస్ హైకమాండ్ మంత్రి సురేఖ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోనుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టు రిలీఫ్

మొదటి పేజి తరువాయి

రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసిందితదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

## జీఎస్టీ వసూళ్లలో దూకుడు..

మొదటి పేజి తరువాయి

రూ.49,299 కోట్లకు చేరగా, దేశీయ నికర జీఎస్టీ వసూళ్ల వృద్ధి మాత్రం కేవలం 3.4 శాతానికే పరిమితమై రూ.1,18,759 కోట్లుగా నమోదైంది. దేశీయంగా రిఫండ్‌లు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది.ఈ గణాంకాలు వెలువడిన నేపథ్యంలో సెప్టెంబర్ 12న న్యూఢిల్లీలో 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి ఒకరోజు స్థాయి సమావేశం కూడా జరగనున్నట్లు జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్పీజీ ధరలు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా వాణిజ్య గ్యాస్ వినియోగదారులకు కేంద్రం మరోసారి షాకిచ్చింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను రూ. 9.50 మేర పెంచాయి. అలాగే, దేశీయ విమానయాన సంస్థలకు సంబంధించిన ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధరలు 5.46 శాతం, లీటరుకు రూ. 6.28 చొప్పున పెరిగాయి. పెంచిన ధరలు మంగళవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఇంధన ధరను లీటరుకు రూ. 115 నుండి రూ. 121.28కి పెంచారు. రెండు గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఎటు వంటి మార్పు చేయకపోవడంతో సామాన్యులు ఊపిరిపీల్చుకున్నారు.

### కూటమి విజయాన్ని ఆపలేరు..
## అందుకే ఆ పార్టీ భయపడుతోంది

మొదటి పేజి తరువాయి

కాదన్నారు. ప్రజా కార్యక్రమాల్లో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కోలుకోలేని విధ్వంసం జరిగిందని విమర్శించారు. అటువంటి పరిస్థితి నుంచి 94 శాతం సీట్లలో, 54 శాతం ఓట్లతో కూటమిని ప్రజలు గెలిపించారని అన్నారు.



**మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారు..**

మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి డ్వాక్రా సంఘాలను స్థాపించామని సీఎం తెలిపారు. తన తల్లికి వచ్చిన కష్టం ఎవరికీ రాకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం మగవారితో సమానంగా ఆడవారు ఎదిగారని అన్నారు. భవిష్యత్తులో మగవారిని మించిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెప్పుకొచ్చారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు ఇస్తూ ఆదుకుంటున్నామన్నారు. దేశంలో నాలుగు వేలు, ఆరువేలు, పదివేలు, పదిహేను వేలు పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఏపీనే అని అన్నారు. ఇప్పటి వరకూ 75 వేల 503 కోట్ల రూపాయలను పెన్షన్లు ఇచ్చామని.. ఆ డబ్బుతో మూడు పోలవరం ప్రాజెక్ట్‌లు కట్టవచ్చన్నారు. ఆర్థిక అసమానతలు పోవాలని.. అందరికీ సంక్షేమం అందాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

**నా ఆశయాన్ని ఆపలేరు..**

కొన్ని రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయని.. వాటిని మహిళలు నడపాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. డ్వాక్రా ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అయ్యేలా చూస్తామని చెప్పారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక సహాయాన్ని ఇవ్వడాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. ఎలాంటి మంచి పనులు చేసినా అడ్డుపడుతున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. ఏజెన్సీలోని పిల్లలకు మెరుగైన విద్య అందిస్తే, ప్రపంచంలోనే మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు. వాటన్నింటికీ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని విమర్శించారు. 'ఎంత అడ్డుపడినా నా ఆశయాన్ని ఆపలేరు' అని స్పష్టం చేశారు.

**ఆ రోజులు రాబోతున్నాయ్..**

డీఎస్సీని అడ్డుకోవడానికి 350 పిటిషన్లు వేశారని.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తే, కోడిగుడ్డుకు ఈకలు పీకుతున్నట్లు వ్యవహరిస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన వారు గొడ్డలి పార్టీని హెచ్చరించినా వారిలో మార్పులేదన్నారు. త్వరలో ఏసీ బస్సులు వస్తున్నాయని.. మహిళలు ఉచితంగా ఆ బస్సుల్లో ఎక్కే రోజులు రాబోతున్నాయని తెలిపారు. మహిళలు ఇంటిపైన సోలార్ పెట్టుకుంటే విద్యుత్ తయారు అవుతుందని.. దానివలన కొన్ని రోజుల్లో ఉచితంగా కరెంటు పొందవచ్చని సూచించారు. వేసవికాలంలో ఎండలు ఎక్కువ ఉంటాయి కాబట్టి.. ఏసీలు పెట్టుకోవచ్చని.. అదనంగా ఉండే విద్యుత్‌ను అమ్ముకోవచ్చన్నారు. ప్రతి ఇంట్లో ఒక చిన్న పారిశ్రామికవేత్త రావాలని వన్ హౌస్– వన్ ఆంత్రప్రెన్యూర్ అనే పథకాన్ని తీసుకువచ్చినట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

చరిత్రను మార్చబోతున్నాం...

అందరూ ప్రయత్నం చేస్తే మార్పు ఖచ్చితంగా వస్తుందని.. అనుకుంటే సాధించగలుగుతారని చంద్రబాబు అన్నారు. ఇప్పటికే 5 లక్షల 90 వేలు ఇళ్లు పూర్తి చేశామని.. మరో అయిదు లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. అప్పట్లో పరిశ్రమలను పారద్రోలారని.. కూటమి అధికారంలోకి వచ్చాక 22 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రేపు(బుధవారం) గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తీసుకెళ్లబోతున్నామని.. చరిత్రను మార్చబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, కావేరి నదులను అనుసంధానం చేస్తామని వెల్లడించారు.

**డిప్యూటీ సీఎం ఆలోచన ప్రజల గురించే..**

మూడేళ్లుగా కరెంటు ఛార్జీలు పెంచలేదని, తగ్గించామని సీఎం అన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు 32 వేల కోట్ల రూపాయల మేర ఛార్జీలు పెంచారని చెప్పారు. లక్షా 50 వేల కోట్లు విద్యుత్ నిమిత్తం అప్పులు చేశారని వివరించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి పేదలను ఆదుకున్న యుగపురుషుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. యూనిట్ రూపాయిన్నరకే ఆక్వాకు కరెంటు ఇస్తూ.. రూ.1200 కోట్లు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. కేరళంలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనునిత్యం ప్రజల గురించే ఆలోచిస్తున్నారని తెలిపారు.

**గొడ్డలి పార్టీకి వణుకు...**

గొడ్డలి పార్టీకి వణుకు పుట్టిందని.. స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవం అయితే ఊరుకోమని అంటున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏకగ్రీవం చేస్తే వారేం చేస్తారని ప్రశ్నించారు. ఆయారాం, గయారాంలకు చెక్ పెట్టేందుకే మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికలను తీసుకువచ్చామన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తే, మళ్లీ గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లిందని.. చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతో సర్ పేరుతో మళ్లీ కోర్టుకు వెళ్లారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉంటే చాలదని.. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉండాలని అన్నారు. సమాజంలో కలుషితం పోవాలని తెలిపారు. జనవరి నుంచి సంజీవని పథకాన్ని తీసుకొస్తున్నామని.. అప్పుడు డాక్టర్లే ప్రజల దగ్గరకు వస్తారన్నారు.

**సర్వస్వం ఫోనే..**

'రాబోయే రోజుల్లో మీ ఫోనే మీకు సర్వస్వం. ఏ పని చేయాలన్నా ఫోన్ ద్వారా చేయవచ్చు. మీ అందరూ ఆనందంగా ఉండడానికి ఏమైనా చేస్తాను. దానిని మీరు కూడా ఉపయోగించుకోవాలి. గొడ్డలి పార్టీ కులాలు, మతాల పేరుతో రెచ్చగొడుతోంది. ప్రజలు కూడా ఆలోచించుకోవాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## విద్యార్థులకు సుప్రీం ఊరట..

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించ తలపెట్టిన నిరసన యాత్రను విరమించు కుంటున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సానుకూల హామీలు ఇచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మంగళవారం సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించారు.ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, నీట్ వివాదం కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల కాలపరిమితిలోగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా, జులై 20 నుంచి 25 మధ్య కాలంలో నిరసనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను తదుపరి విచారణకు తీసుకెళ్లబోమని, కొత్త కేసులు నమోదు చేయబోమని స్పష్టం చేశారు. గతంలో సీజేపీకి ఇచ్చిన హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు ప్రభుత్వ హామీలపై సీజేపీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ స్పందిస్తూ, "కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సానుకూల హామీలకు, వాటికి లభించిన న్యాయపరమైన భరోసాకు అనుగుణంగా సెప్టెంబర్ 5న తలపెట్టిన మార్చ్‌ను ఉపసంహరించుకోవడమే సముచితమని భావిస్తున్నాం. న్యాయస్థానం జారీ చేసిన తాజా



ఉత్తర్వులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారునీట్–యూజీ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో నిరసనకారులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని జులై 25న ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ సీజేపీ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. కాగా, సీజేపీ తాజాగా తీసుకున్న నిరసన రద్దు నిర్ణయాన్ని జస్టిస్ సూర్యకాంత్ 'మంచి పరిణామం'గా అభివర్ణిస్తూ ప్రశంసించారు.

## గోదావరి తీర గ్రామాలకు భారీ నిధులు..

అమరావతి, సెప్టెంబర్,1: దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు.. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్.. ఇప్పుడు మరో రూ.100 కోట్ల నిధులను మంజూరు చేయించారు.ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ.90 కోట్ల నిధులను పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ.10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ.100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ.90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ.10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు.

## నల్గొండలో హైటెన్షన్.. రామచందర్‌రావు హౌస్ అరెస్ట్

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై నిన్న దాడి జరిగిన నేపథ్యంలో, ఆయనను పరామర్శించేందుకు రామచందర్‌రావు నేడు నల్గొండ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అయితే పోలీసులు ఆయన పర్యటనను అడ్డుకుని హైదరాబాద్ తార్నాకలోని నివాసం వద్ద హౌస్ అరెస్ట్ చేశారు.

### ఒకే వేదికపై భారత్,
## పాకిస్థాన్ ప్రధానులు

ప్రధాని నరేంద్ర మోదీ, కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ప్రాంతీయ కూటమి కీలక చర్చల్లో భాగంగా ఇతర దేశాధినేతలతో కలిసి ఆయన గ్రూప్ ఫొటోగ్రాఫ్‌లో పాల్గొన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర దేశాల నేతలతో కలిసి ఒకే వేదికపై ఫొటోలకు పోజిచ్చారు.ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, కిర్గిజ్‌స్థాన్ అధ్యక్షుడు సాదిర్ జపరోవ్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్–కిర్గిజ్‌స్థాన్ మధ్య సంబంధాల పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ చర్చల ద్వారా పరస్పర ప్రయోజనం ఉన్న రంగాల్లో రెండు దేశాల మధ్య సహకారానికి మరింత ఊపు లభిస్తుందని భావిస్తున్నారఅంతకుముందు ఎస్‌సీఓ సదస్సులో పాల్గొనేందుకు బిష్కెక్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి అక్కడి ప్రవాస భారతీయుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. 'భారత్ మాతా కీ జై', 'వందే మాతరం' నినాదాలతో వారు హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్రవాసులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను, యోగా ప్రదర్శనలను మోదీ తిలకించి వారిని అభినందించారు. "భారత్ నుంచి బిష్కెక్‌కు.. ఈ సాయంత్రం భారత సమాజం నుంచి చాలా ప్రత్యేకమైన స్వాగతం లభించింది" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారుబిష్కెక్‌లోని మానస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కిర్గిజ్ రిపబ్లిక్ క్యాబినెట్ మంత్రుల ఛైర్మన్ ఆదిల్‌బెక్ కాసిమలియేవ్ ప్రధానికి స్వాగతం పలికారు. ఈ పర్యటనలో పలువురు నేతలతో ద్వైపాక్షికంగా సమావేశమవుతానని మోదీ తెలిపారు2017 నుంచి భారత్ ఎస్–సీఓలో చురుకైన, నిర్మాణాత్మక సభ్య దేశంగా ఉందని తన పర్యటనకు ముందు విడుదల చేసిన ప్రకటనలో ప్రధాని గుర్తుచేశారు. "భద్రత, కనెక్టివిటీ, అవకాశాలు" అనే మూడు సూత్రాల ఆధారంగా ఈ ప్రాంతానికి సంబంధించిన భారత దార్శనికతను ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం లేని ప్రాంతం కోసం ఎస్‌సీఓ సభ్య దేశాలతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు స్పష్టం చేశారు. మధ్య ఆసియాతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలనే భారత నిరంతర ప్రయత్నాల్లో ఈ సదస్సులో ప్రధాని భాగస్వామ్యం ఒక ముఖ్యమైన ఘట్టం.

## రష్యా సైన్యంలో 51 మంది భారతీయుల మృతి..

**కేంద్రం అధికారిక ప్రకటన**
**మిగిలిన వారిని రప్పించేందుకు**
**రష్యాతో చర్చిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వం**

రష్యా:ఉద్యోగాల పేరుతో రష్యా సైన్యంలో సహాయక సిబ్బందిగా చేరిన భారతీయుల విషయంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వీరిలో 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు భారత ప్రభుత్వం తొలిసారి అధికారికంగా ధ్రువీకరించింది. ఇప్పటివరకు మొత్తం 227 మంది భారతీయులు రష్యా సైన్యంలో చేరినట్లు గుర్తించగా, వారిలో 139 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. కిర్గిజిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో పాల్గొంటున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.విక్రమ్ మిశ్రీ మాట్లాడుతూ.. "ఈ అంశంపై రష్యా అధికారులతో నిరంతరం చర్చిస్తున్నాం. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. మిగిలిన భారతీయులను వీలైనంత త్వరగా విడిపించి, వారి కుటుంబాల వద్దకు చేర్చడమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. పలు దఫాలుగా, వివిధ స్థాయిలలో ఈ అంశాన్ని రష్యా దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారుఇదే సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన కొద్దిసేపటికే విక్రమ్ మిశ్రీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్‌తో భేటీ సందర్భంగా, గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ "అంతులేని యుద్ధాల నుంచి యుద్ధానికి ముగింపు" పలకాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారునిజానికి, రష్యా సైన్యంలో పోరాడేందుకు కాకుండా వంటవాళ్లు, సహాయకులు వంటి పనుల కోసం ఈ భారతీయులను నియమించుకున్నారు. అయితే, వీరిని బలవంతంగా యుద్ధరంగంలోకి పంపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. మోసపూరిత ఏజెంట్ల ద్వారా వచ్చే ప్రమాదకర ఉద్యోగ ఆఫర్లను నమ్మవద్దని కేంద్ర ప్రభుత్వం పదేపదే యువతను హెచ్చరిస్తూనే ఉందిఈ తీవ్రమైన అంశంపై సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో మరణించిన, గాయపడిన లేదా అదృశ్యమైన వారి కుటుంబాలతో సమన్వయం చేసుకునేందుకు విదేశాంగ శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇంకా దాదాపు రెండు డజన్ల మంది భారతీయులు రష్యా సైన్యంలోనే ఉన్నారని, వారి విడుదల కోసం దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఇటీవల తెలిపారు. వీరిని వీలైనంత త్వరగా వెనక్కి రప్పించేందుకు అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.

## రామాజీపేట్ లో మౌనిక విజయ్ ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన సూర మౌనిక విజయ్ , కమీరె లక్ష్మీ రాజం గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీరలు కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గ్రామానికి చెందిన యూత్ నాయకులు అంబాల వంశీకృష్ణ కూతురు ఆదిక్ష పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి ,కోల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, తంగెళ్ల రమేష్,సర్పంచ్ మోహన్, పాక్స్ వైస్ చైర్మన్ భీతి మోహన్ రెడ్డి,దొంగ గంగారెడ్డి,గుజ్జులా మోహన్ రెడ్డి, అంబాల రాము,వార్డు సభ్యులు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో నేరెళ్ల కిష్టమ్మ లక్ష్మయ్య ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలశీ ఇటిక్యాల గ్రామానికి చెందిన నేరేళ్ల కిష్టమ్మ లస్మయ్య గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్
ఇటిక్యాల గ్రామానికి చెందిన దంపతులు అలేఖ్య రాంరెడ్డి గారి కూతురు నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గంగారెడ్డి ,కోల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సాయి రెడ్డి,మాజీ సర్పంచ్ వేణు,మరియు శ్రీనివాస్ గౌడ్,జలంధర్, లక్ష్మణ్,భూమేష్,నరేష్, రాజు, రవితేజ,శ్రీకాంత్ వార్డు సభ్యులు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మైతాపూర్ లో ఉపాధి హామీ గ్రామ సభలు.

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఉపాధిహామీ గ్రామ సభ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ వార్డు సభ్యులు సద్ది సంగీత లక్ష్మణ్ అనుమల్ల రమ సత్యనారాయణ బుస గంగా మల్లయ్య కూర్మ దివాకర్ రెడ్డి బొమ్మన లక్ష్మి బాబు పంచాయతీ కార్యదర్శి బూదరపు మహేష్ అంగన్వాడి కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్



త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

మంగళగిరి:నిత్యం ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విశేషంగా శ్రమించే పోలీసు సిబ్బందికి మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర పోలీసు శాఖ సరికొత్త వేదికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా తొలిసారిగా రాష్ట్రస్థాయి 'పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్' మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ వేదికగా నేడు అట్టహాసంగా ప్రారంభం కానుంది.
?ప్రారంభ వేడుక వివరాలు: నేడు (మంగళవారం) సాయంత్రం 4:00 గంటలకు రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీశ్ కుమార్ గుప్తా ఈ క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించనున్నారు.
?భారీగా క్రీడాకారుల భాగస్వామ్యం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పోలీస్ రేంజ్‌లు, కమిషనరేట్లు మరియు పోలీస్ యూనిట్ల నుంచి సుమారు 1,900 మంది అథ్లెట్లు, పోలీసు క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.
ప్రధాన వేదికలు: ఈ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ కోసం మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్స్‌తో పాటు, వీఐపీ యూనివర్సిటీ (VIT-AP), నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణాలను ప్రత్యేకంగా కేటాయించారు.
కాలం: నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీలు సెప్టెంబర్ 4వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగనున్నాయి. నిత్య వృత్తిపరమైన ఒత్తిడి నుంచి పోలీసు సిబ్బందికి ఈ క్రీడలు మంచి ఉత్సాహాన్ని ఇస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## దేవాంగపురిలో ఘనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



తేదీ: సెప్టెంబర్ 1, 2026దేవాంగపురి (చీరాల):
నిరుపేదలు, వృద్ధుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చీరాల నియోజకవర్గం, దేవాంగపురి గ్రామంలో సోమవారం అత్యంత ఘనంగా జరిగింది.ప్రారంభం మరియు పంపిణీ: చీరాల శాసనసభ్యులు (మీరూ) మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు స్థానిక అర్హులైన లబ్ధిదారులకు వృద్ధాప్య మరియు ఇతర సామాజిక భద్రతా పింఛన్లను గ్రామప్రతినిధులు అందజేశారు.పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ప్రధానంగా టీడీపీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, అంగన్‌వాడీ టీచర్, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము -- మెట్పల్లి బిజెపి పట్టణాధ్యక్షుడు దొనికెల నవీన్



త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



హైదరాబాద్ నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ (బిజెపి ) తెలంగాణ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన పిరికిపంద దాడిని బీజేపీ మెట్పల్లి పట్టణాధ్యక్షులు దొనికెల నవీన్ తీవ్రంగా ఖండించారు.
ఈ సందర్భంగా మెట్పల్లి పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుతూ ఆయన మీడియాతో మాట్లాడుతూ...
ఎమర్జెన్సీ ముగిసి దశాబ్దాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ తన అరాచక ధోరణిని మార్చుకోలేదని మండిపడ్డారు. భిన్నాభిప్రాయాలను సహించలేక, దాడులకు పాల్పడటం ఆ పార్టీ నైజమని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కాలరాసేలా కాంగ్రెస్ శ్రేణులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఖండనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను, ప్రతిపక్ష గొంతుకను అణచివేయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి పూదరి అరుణ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వడ్డేపల్లి శ్రీనివాసన్ పట్టణ ప్రధాన కార్యదర్శి జంగుల అనిల్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల జగదీశ్వర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ వైస్ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్ కౌన్సిలర్లు పుదుకారం కిషోర్ రెడ్డి బొడ్ల నాగేష్ ఉపాధ్యక్షులు కొయ్యల లక్ష్మణ్ భోగ దత్తాత్రి ఐటీ సెల్ కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్ సంకు ప్రసాద్ తల్లోజీ భాస్కర్ కళాలి రాజారెడ్డి బొడ్ల అనిల్ సుంకే అశోక్ తోకల సత్యనారాయణ రాంపల్లి రఘుపతి గుండు ప్రభాకర్ గుండు మోహన్, అంబల్ల జగన్మోహన్ గుంటుక హనుమన్లు హరికృష్ణ బొమ్మెన రామస్వామి యువ మోర్చా అధ్యక్షులు గోపనవేణి రమేష్ యాదవ్ బిమానాతి విజయ్ గుండవేని శేఖర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సమ్మె బాట --- ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రత్యేకం

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026




**వార్తా విశేషాలు:**
ఉద్యమ నోటీసు అందజేత: ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఉద్యోగులు సమ్మె బాట పట్టడంలో భాగంగా అనంతపురం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు ఏపీ జేఏసీ అమరావతి నాయకులు అధికారికంగా ఉద్యమ నోటీసు అందజేశారు.
ప్రధాన డిమాండ్లు: ఉద్యోగులకు వెంటనే కొత్త వేతన సవరణ సంఘం కమిషన్ వేయాలని, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కాలానుగుణ అదనపు భత్యాలను వెంటనే మంజూరు చేయాలని మరియు మధ్యంతర భృతి ప్రకటించాలని గట్టిగా డిమాండ్ చేశారు.
ప్రభుత్వ వైఖరిపై నిరసన: ప్రభుత్వం స్పందించి డిమాండ్లు నెరవేర్చే వరకు పోరుబాట వీడేది లేదని, అవసరమైతే ఆందోళనలను మరింత తీవ్రం చేస్తామని ఏపీ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షుడు దివాకర్ రావు హెచ్చరించారు.
**లోతైన విశ్లేషణ:**
రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖలో నెలకొన్న సమస్యలపై ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నాయి. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన వేతన సవరణ సంఘం, పెండింగ్ భత్యాల అంశం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో మరియు ఉద్యోగ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతపురంలో ప్రారంభమైన ఈ నిరసనల ప్రభావం రాబోయే రోజుల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ఇతర జిల్లాలపై కూడా పడే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వ స్పందనను బట్టి ఉద్యమ కార్యాచరణ మరింత ఉధృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

## హౌస్‌కీపింగ్ కాంట్రాక్ట్ వివాదం.. మహిళపై దాడి

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



వార్తా విశేషాలు:
ఘటన వివరాలు: గోరంట్ల పరిధిలో హౌస్‌కీపింగ్ కాంట్రాక్ట్ వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.
దాడి ఆరోపణలు: విద్యాసంస్థలు, హాస్టళ్లలో కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న సునీతపై ప్రత్యర్థి కాంట్రాక్టర్ అనుచరులు రాళ్లు, కత్తులతో దాడి చేసినట్లు బాధితురాలు ఆరోపించారు.
పోలీసుల స్పందన: ఈ దాడిలో తీవ్ర గాయాలపాలై, రక్తమోడుతూ సునీత ఎస్పీ కార్యాలయానికి సోమవారం చేరుకున్నారు. పోలీసులు ఆమెను గుంటూరు జీజీహెచ్‌కు తరలించి, ఘటనపై దర్యాప్తు చేపట్టారు.
**లోతైన విశ్లేషణ:**
హౌస్‌కీపింగ్ మరియు మెయింటెనెన్స్ కాంట్రాక్టుల కేటాయింపుల్లో వ్యాపార పోటీ కారణంగా ప్రత్యర్థి వర్గాల మధ్య తరచూ ఘర్షణలు తలెత్తుతున్నాయి. గోరంట్ల పరిధిలో జరిగిన ఈ దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రత్యక్షంగా రాళ్లు మరియు ఆయుధాలతో మహిళపై దాడి జరగడం, బాధితురాలు నేరుగా ఎస్పీ కార్యాలయానికి రక్తమోడుతూ చేరుకోవడం శాంతిభద్రతల పరిరక్షణపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ వివాదం వెనుక ఉన్న అసలు కారణాలు మరియు ప్రత్యర్థి కాంట్రాక్టర్ల వివరాలపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పూల సాగుతో నిత్య ఆదాయం

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



వార్తా విశేషాలు:
**రైతు విజయగాథ:** ఏపీలోని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన రైతు అల్లా శివాంజనేయులు పూల సాగు ద్వారా నిత్య ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.
సాగు వివరాలు: రెండేళ్ల క్రితం 70 సెంట్లలో లీల్లీ పూల సాగుతో ప్రారంభించి, ఇప్పుడు మరో 70 సెంట్లలో సెంట్ గులాబీని సాగు చేస్తున్నారు.
పెట్టుబడి మరియు రాబడి: లీల్లీ పూల నుంచి రోజూవారీ ఆదాయం వస్తుండగా, గులాబీ పూల దిగుబడి కూడా ప్రారంభమైంది. బెంగళూరు నుంచి తెప్పించిన సెంట్ గులాబీ మొక్కలకు రూ.65,000 పెట్టుబడి కాగా, లీల్లీ సాగుకు రూ.15,000–20,000 ఖర్చవుతుంది. ప్రస్తుతం గులాబీ తోట నుంచి రోజువారీగా లాభాలు అందుకుంటున్నట్లు తెలిపారు.
**లోతైన విశ్లేషణ:**
పరప్రయోజనకరమైన సాంప్రదాయేతర పంటల వైపు ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులు మొగ్గు చూపుతున్నారనడానికి ఈ ఉదంతం చక్కటి ఉదాహరణ. సాధారణ పంటలతో నష్టాలను చవిచూసే బదులు, నిత్య ఆదాయం అందించే ఉద్యానవన మరియు పూల సాగు వైపు రైతులు అడుగులు వేయడం హర్షించదగ్గ పరిణామం. బెంగళూరు వంటి ప్రాంతాల నుండి నాణ్యమైన మొక్కలను తెప్పించి శాస్త్రీయ పద్ధతిలో సాగు చేయడం వల్ల పెట్టుబడి త్వరగా వెనక్కి రావడంతో పాటు నిలకడైన ఆదాయం లభిస్తుందని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్ఫూర్తిని మిగతా రైతులు కూడా ఆదర్శంగా తీసుకునేలా స్థానిక యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది

## రాయికల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

త్రినేత్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పడిగేల నరసింహా – సునీత గార్లకు ఇటీవలే వివాహం కాగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి కానుకగా చీర అందజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వెంట నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, (ప్యాక్స్) చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి మోఖీద్. రాయికల్ పట్టణ అధ్యక్షుడు వాసం రాజేందర్, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్, కో ఆప్షన్ ఇర్ఫాన్, మురళి.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి–అచ్యుత్ రావు, మచ్చ శేఖర్, గన్నే రాజారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, రాయికల్ మాజీ మున్సిపాల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, తిరుపతి గౌడ్. యువజన నాయకులు కటకం సాయి, కొత్తపెల్లి అరవింద్, ఇప్ప శ్రీకాంత్, అభి, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

## ఆలూరు టీడీపీ కార్యాలయంలో 49 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి.

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఆలూరుటీడీపకార్యాలయంలో మంగళవారం శ్రీమతి వైకుంఠం జ్యోతి శివ ప్రసాద్ చేతుల మీదుగా 49 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు.ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ అందిస్తున్న సీఎం ఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైకుంఠం జ్యోతి తెలిపారు. అనారోగ్యం, వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ



సహాయం కొంత ఊరటనిస్తుందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా అత్యధిక మొత్తంలో సీఎం ఆర్ ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు
నగరడోన రాజశేఖర్ 1,56,127/-
చింతకుంట డోనప్ప 1,46,360/-
నగరూరు రవి కుమార్ 1,38,377/-
మొత్తం 49 మంది లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులుఅందజేయడంతోలబ్ధిదారులు ప్రభుత్వానికి, శ్రీమతి వైకుంఠం జ్యోతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలందించిన అధికారులకు ఘన వీడ్కోలు

### పదవీ విరమణ పొందిన ఎస్ఐ సి. సాంబయ్య, ఏఆర్ఎస్ఐ జె. వెంకటేశ్వర్లును సన్మానించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్,

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో సేవలందించిన అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ సబ్ఇన్స్పెక్టర్ సి. సాంబయ్య మరియు ఆర్మ్డ్ రిజర్వ్ అసిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ జె. వెంకటేశ్వర్లులను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం అంటే కేవలం ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించడం మాత్రమే కాదని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం బాధ్యతాయుతంగా సేవలందించడం అని





పేర్కొన్నారు. సి. సాంబయ్య, జె. వెంకటేశ్వర్లు తమ సర్వీస్ కాలంలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం, విధినిబద్ధత పోలీస్ శాఖలోని సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.
ప్రజల కోసం విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి ప్రారంభమని పేర్కొన్నారు.
అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ ఆత్మీయంగా ముచ్చటించారు. వారి సర్వీస్ అనుభవాలను తెలుసుకుని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన కాలంలో ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది అందించిన సహకారం, ప్రోత్సాహం, ఆత్మీయతను ఎప్పటికీ మరువలేమని తెలిపారు. తమకు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్కు మరియు జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం రిటైర్ అయినా అధికారులను పోలీస్ వాహనం లో ఇంటివరకు తీసుకొని వెళ్లారు.

## పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలందించిన అధికారులకు ఘన వీడ్కోలు

### పదవీ విరమణ పొందిన ఎస్ఐ సి. సాంబయ్య, ఏఆర్ఎస్ఐ జె. వెంకటేశ్వర్లును సన్మానించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్,

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో సేవలందించిన అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన స్పెషల్ బ్రాంచ్ సబ్ఇన్స్పెక్టర్ సి. సాంబయ్య మరియు ఆర్మ్డ్ రిజర్వ్ అసిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ జె. వెంకటేశ్వర్లులను జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం అంటే కేవలం ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించడం మాత్రమే కాదని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం బాధ్యతాయుతంగాసేవలందించడంఅనిపేర్కొన్నారు. సి. సాంబయ్య, జె. వెంకటేశ్వర్లు తమ సర్వీస్






కాలంలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం, విధినిబద్ధత పోలీస్ శాఖలోని సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.
ప్రజల కోసం విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు అందించినసేవలనుశాఖఎప్పటికీగుర్తుంచుకుంటుందని ఎస్పీ తెలిపారు. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, జీవితంలో కొత్త అధ్యాయానికి ప్రారంభమని పేర్కొన్నారు.
అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ ఆత్మీయంగా ముచ్చటించారు. వారి సర్వీస్ అనుభవాలను తెలుసుకుని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన కాలంలో ఉన్నతాధికారులు, సహచర సిబ్బంది అందించిన సహకారం, ప్రోత్సాహం, ఆత్మీయతను ఎప్పటికీ మరువలేమని తెలిపారు. తమకు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్కు మరియు జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం రిటైర్ అయినా అధికారులను పోలీస్ వాహనం లో ఇంటివరకు తీసుకొని వెళ్లారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి.

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమా౦**
**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, కేతావత్ బీల్యా నాయక్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్. కేతావత్ బీల్యా నాయక్. పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని సూచించారు.బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,కేతవత్ రుప్లా నాయక్,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసీరామ్, వడత్యబాలు,కేతవత్హరిలాల్,అంబటిలోకేష్,బొడ్డుపల్లి వెంకటయ్య,విజయ్,ఇస్తారి,అంజి, జేపాల్ నాయక్,నాగార్జున,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్లపాడులో అగ్నిప్రమాదం

## 14 ఎకరాల్లో సుబాబుల్, జామాయిల్ తోటలు దగ్ధం

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నాదెండ్ల: మండల పరిధిలోని ఇర్లపాడు గ్రామంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని ఆకతాయిలు పెట్టిన నిప్పు కారణంగా స్థానిక సుబాబుల్, జామాయిల్ తోటల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత, గాలుల ప్రభావంతో మంటలు శరవేగంగా వ్యాపించడంతో సుమారు 14 ఎకరాల మేర తోటలు పూర్తిగా



దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానికులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పెద్ద హోతూరు మండల పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి.

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఆలూరు మండలం పరిధిలోని పెద్ద హోతూరు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలను ఆలూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి
విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా శ్రీమతివైకుంఠం జ్యోతిపెద్దహోతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న వైకుంఠం జ్యోతి ,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాను అని భరోసా కల్పించారు.
పాఠశాల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో



టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ కుమ్మరి సంఘం అభివృద్ధి నిర్మాణ పనుల కోసం 150 వేల రూపాయలు మంజూరు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి యం.ఏ.మోఖీద్ ఆధ్వర్యంలో రాయికల్ మండల అల్లిపూర్ గ్రామ (శాలివాహన) కుమ్మర సంఘం సభ్యులు కలిసి సంఘం అభివృద్ధి నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు వెంటనే స్పందించి 1.50 ఒక లక్ష యాభై వేల రూపాయలు మంజూరు చేసి సంఘ అభివృద్ధి పనుల కోసం కూడా నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే
కి (శాలివాహన) కుమ్మర సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో (శాలివాహన) కుమ్మర సంఘ అధ్యక్షులు గంగారాం, ఉపాధ్యక్షులు గంగశేఖర్, సంఘ సభ్యులు నర్సయ్య, బక్కన్న, శ్రీనివాస్, లింగన్న, గంగాధర్, నడపన్న, పెద్ద గంగారాం, గ్రామ నాయకులు సాగర్ రావు స్పందన, వేముల సతీష్, దొబ్బల వేణు, శ్రీరాముల గణపతి, వేణు రావు, ఎంబారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## కంబాలపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవిరాథోడ్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

'ఆశ డే 'కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవిరాథోడ్ కంబాలపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో హాజరు రికార్డలను పరిశీలించి మరియు ఆశ ల రికార్డలను పరిశీలించి గర్భిణీ స్త్రీ ల నమోదు, ప్రమాదకార గర్భిణీ స్త్రీ ల ను గుర్తించి వారిని డాక్టర్ పర్యవేక్షణలో ఆరోగ్య సేవలు అందిచలని,0-5సంవత్సరాల వారికి వ్యాధి నిరోధక టీకాలు అందరికి అందె టట్లు చూడాలని,14-15 సంవత్సరాలవారికీ హ్యూ౦ వ్యాధి నిరోధక టీకా వలన స్త్రీలకు రాబోయే క్యాన్సరు లను నిరోధకముగా పనిచేస్తుందని అశలకు అవగాహన కల్పించి, కాలనుగుణముగా వచ్చే వ్యాధులలో జ్వరంలను ఇండ్ల సర్వే చేసి, చికిత్స అందించాలి. లార్వా ల ను తొలగించడం మరియు దోమలు నివారణ చర్యలు అనగా అంబెట్ స్ప్రే




గ్రామ పంచాయతీ సమన్వయము తో పరిశుభ్రం పాటించాలని అవగాహనా కార్యక్రమం లు ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమం లపై సమీక్షించి,లక్ష్యాలు సకాలంలో సాదించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వీరజిత, డాక్టర్. శివకుమార్, పీహెచ్ సి డాక్టర్. సుధీర్ మరియు వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

## ఎల్లుండి చిలకలూరిపేటలో జనసేన ఎమ్మెల్సీ కొణిదెన నాగబాబు పర్యటన





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

చిలకలూరిపేటలో ఎల్లుండి జనసేన ఎమ్మెల్సీ కొణిదెన నాగబాబు పర్యటించనున్నారు.
ఆర్వీఎస్సీవీఎస్ హైస్కూల్లో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటనున్న ఎమ్మెల్సీ నాగబాబు.
పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించాలనే సందేశంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనకు చిలకలూరిపేట విద్యా సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగబాబుకు స్వాగతం పలకనున్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ నాగబాబు ముచ్చటించనున్నట్లు సమాచారం.
నాగబాబు పర్యటన నేపథ్యంలో ఆర్వీఎస్సీవీఎస్ హైస్కూల్లో ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.
ఎమ్మెల్సీ పర్యటనను విజయవంతం చేసేందుకు జనసేన,కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యా సంఘం ప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీ మేరామ యాడి నూతన ఆలయ నిర్మాణానికి నాగులు నాయక్ సహాయం

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నగరగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ మేరామ యాడి నూతన ఆలయ నిర్మాణ పనులకు జిల్లా నాయకులు నాగులు నాయక్ తనవంతు సహాయంగా 100 బస్తాల సిమెంట్ అందించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా ఆయన తన సేవాభావాన్ని చాటుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన నాగులు నాయక్ గారికి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో లాలు నాయక్, పూజారి బిక్కు నాయక్, శ్రీను, వాస్య, కిష్టా, లోకిలాల్, గుండ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి అధ్యక్షుడు గజ్జల నర్సింహారెడ్డి

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఒంటిమిట్టమండలంపెన్నపేరూరు గ్రామపంచాయతీలో మంగళవారం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలోపార్టీ సీనియర్ నాయకులు గజ్జల శ్రీనివాసులు రెడ్డి పార్టీ యూనిట్ ఇంచార్జ్ కదిరి చంద్రపాల్ బూత్ కో కన్వీనర్ బి చిన్నబాబు. పుల్లారెడ్డి కడపయ్య వెంకటసుబ్బయ్య జయన్న లక్ష్మిరెడ్డి రమేష్ రెడ్డి పూజలయ్య పెంచలయ్య వెంకటసుబ్బయ్య యోహాను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామం అరుంధతికాలనీ లో మంగళవారం పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను టిడిపి నాయకులు పంపిణీ చేశారు మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వి. నరసింహులు, సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, సచివాలయం సెక్రటరీ దినేష్, మహిళా పోలీస్ శైలజ కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను పంపిణీ చేశారు

# సంగం మండలం వంగళ్లు గ్రామంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన





**- వంగల్లులో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అంద జెసి వారి యోగక్షేమాలను తెలుసుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**- ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రమంతా పింఛన్ల పండుగ**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

రాష్ట్రవ్యాప్తంగా 61,92,522 మంది లబ్ధిదారులకు రూ. 2,694 కోట్లు పింఛన్ మొత్తాన్ని వారి ఇళ్ల వద్ద అందిస్తున్నాం

నెల్లూరు జిల్లాలో 2,87,970 మందికి రూ. 126 కోట్లు 14 లక్షల 96 వేలు పంపిణీ చేస్తున్నాం

వంగల్లులో 431 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల 4 వేలు అందజేస్తున్నాం

పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రతి నెలా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం పింఛన్ల పంపిణీలో పాల్గొంటుంది : మంత్రి ఆనం పింఛన్లు పంపిణీ పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు : మంత్రి ఆనం

# ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు 150ఫ్యాన్ల విరాళం

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నాగార్జునసాగర్, విజయపురి సౌత్: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్గవర్నమెంట్డిగ్రీకళాశాల, నాగార్జునసాగర్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అలుమ్ని సభ్యులు 150 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, అల్యూమ్ని ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి , పి.వి. రమణ తో పాటు ఇతర పూర్వ విద్యార్థులు కలిసి ఈ ఫ్యాన్లను కళాశాలకు అందజేశారు.

విద్యార్థులు నివసించే వసతి గృహాల్లో ఫ్యాన్ల అవసరాన్ని గుర్తించి, పూర్వ విద్యార్థులు స్పందించి 150 ఫ్యాన్లను అందించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం. విద్యార్థుల సౌకర్యార్థం 150ఫ్యాన్లను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం" అని పేర్కొన్నారు.






అల్యూమ్ని సభ్యులు అందించిన సహకారం వల్ల విద్యార్థుల వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయని కళాశాల సిబ్బంది తెలిపారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి మరింత సహకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, అల్యూమ్ని సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమం -గ్రామాల అభివృద్ధి రెండింటి నీ పరుగులు పెట్టి స్తున్న కూటమి. ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం.



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పేదవాడి చేతి కి పించన్ ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ధైర్యం అధికారంలోకి వచ్చాక గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, కేశవరం పంచాయతీ అభివృద్ధి మరియు సంక్షేమం కోసం దాదాపు రూ. 8.70 కోట్లు వెచ్చించామని గూడూరు శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం కోట మండలపరిధిలోని కేశవరం పంచాయతీ రాఘవాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశవరం పంచాయతీలోనే ప్రతి నెలా 570 మందికి రూ. 22.80 లక్షల పింఛన్ సాయం అందిస్తున్నామన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 397 మంది రైతులకు రూ. 1.71 కోట్లు, 'తల్లికి వందనం' ద్వారా 543 మందికి రూ. 81.40 లక్షల సంక్షేమాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ రూ. 25 లక్షలతో సీసీ రోడ్లు, రూ. 30 లక్షలతో ఇరిగేషన్ పనులు, రూ. 28 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ మరియు వాటర్ ప్లాంట్, రూ. 5 లక్షలతో నూతన బోర్ వెల్ ప్రారంబించామ

న్నారు. సీఎస్ఆర్ నిధుల కింద రూ. 27 లక్షలతో దేవాలయాలపునర్నిర్మాణం చేపట్టామన్నారు. వెలుగు పథకం ద్వారా రూ. 5.39 కోట్లు మహిళా గ్రూప్ సంఘాలకు రుణంగా ఇచ్చామనిగుర్తుచేశారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు సమిష్టిగా పనిచేసి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ప్రమీలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పలాగాటి భాస్కర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జలీల్ అహ్మద్, బీజేపీ మండల అధ్యక్షులు హరిబాబు , జనసేన మండల అధ్యక్షులు మధు , తిరుముల శెట్టి కోటేశ్వరరావు, నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి,అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు,జెట్టింగ్ మిషన్ వాహనాలు ప్రారంభించిన మంత్రి నారాయణ

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 46వ డివిజన్ జొన్నలగడ్డవారి వీధిలో రూ.28.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన రెండు యూడీజీ జెట్టింగ్ మిషన్ వాహనాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఇచ్చిన హామీ మేరకు నెలరోజుల్లోనే రోడ్డు పనులు పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగాఎదుర్కొంటున్నసమస్యనుపరిష్కరించిన ందుకు వ్యాపారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం

మంత్రి నారాయణ మాట్లాడుతూ రోడ్డు పనులను వేగంగాపూర్తిచేసిన అధికారులను అభినందించారు. నెల్లూరు సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

201415లో రూ.550 కోట్లతో యూడీజీ పనులు ప్రారంభించామని, మరో రూ.550 కోట్లతో సంగం బ్యారేజీ నుంచి తాగునీటి ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. 90 శాతం పూర్తయిన ఈ పనులను గత ప్రభుత్వం నిలిపివేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి పనులు



ప్రారంభించామనిత్వరలో పూర్తి చేస్తామన్నారు. 13వ డివిజన్లో మరో రూ.250 కోట్లతో యూడీజీ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. నెల్లూరునుదోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రజలు యూడీజీ కనెక్షన్లు తీసుకుని సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమన్నారు. యూడీజీ కనెక్షన్ రుసుమును రూ.10 వేల నుంచి రూపాయికి తగ్గించినట్లు మంత్రి వివరించారు. నెలకు రూ.1,000లోపు పన్ను చెల్లించే వారికి ఉచితంగా కనెక్షన్ ఇస్తామని, రూ.2,000లోపు పన్ను చెల్లించే వారికి 50 శాతం రాయితీ కల్పిస్తామని తెలిపారు. రూ.2,000కు పైగా పన్ను చెల్లించే వారు పూర్తి రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. కనెక్షన్



రుసుమును ఐదేళ్లలో పది వాయిదాల్లో చెల్లించే అవకాశం కల్పించామని చెప్పారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని రెండు లక్షల కుటుంబాలు యూడీజీ కనెక్షన్లు తీసుకోవాలని మంత్రి సూచించారు. అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలు 100 శాతం యూడీజీ వ్యవస్థతో దోమల సమస్యను నియంత్రించాయని పేర్కొన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ నాయకులు పుట్టా అజయ్, కోకు మహేంద్రరెడ్డి, సత్యనాగేశ్వరరావు, డాక్టర్ పోకల రవి తదితరులు పాల్గొన్నారు.

# అవ్వాతాతల కళ్లలో ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉంది: మంత్రి నారాయణ

**- నెల్లూరులో వేడుకలా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.**

**- 6వ డివిజన్‌లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేసిన మంత్రి నారాయణ**

**- ఏటా పింఛన్ల కోసం 33 వేల కోట్లు వెచ్చిస్తున్నాం-మంత్రి నారాయణ .**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నెల్లూరులోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సంఘంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వేడుకలా సాగింది. రాష్ట్రయ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదు అందజేచేసారు.

వారి యోగక్షేమాలతో పాటు సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఒకే ఇంటికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, నారాయణ సైకిల్ అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త పాలనతో వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివెళ్లిందని విమర్శించారు. పెన్షన్ పెంచుతామని మోసం చేసిందన్నారు. పెన్షన్ ఏడాదికి 250 చొప్పున వాయిదాల పద్ధతిలో పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు



నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలతో పాటు వృద్ధులు, వితంతువుల పింఛన్లను ఒకేసారి 4,000కు, దివ్యాంగులకు 6,000కు, పూర్తి వికలాంగులకు 15,000కు, కిడ్నీ, కాలేయ వ్యాధిగ్రస్తులకు 10,000కు పెంచి క్రమం తప్పకుండా 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 62 లక్షల కుటుంబాల కోసం ఏటా 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు పింఛన్ల కోసం 73,594.44 కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

మనరాష్ట్రంతో పోల్చుకుంటే పొరుగు రాష్ట్రాలు సగం కూడా పింఛన్ ఇవ్వటం లేదని గుర్తుచేశాడు.

తెలంగాణలో 2016 రూపాయలు,తమిళనాడులో వెయ్యి రూపాయలు,కర్ణాటకలో 600 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారన్నారు.



సీఎం చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.

2019లో మంజూరైన వేల కోట్ల కేంద్ర నిధులకు గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో నిధులు వెనక్కి పోయి పనులు ఆగిపోయాయన్నారు. ఆ పనులన్నీ తిరిగి ప్రారంభించామన్నారు. సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కల్యాణ్, యువనేత లోకేష్ కృషి వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, నాయకులు కొండా ప్రవీణ్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం!

**-ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆదేశాలు..**

**-ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు -ఆగని మట్టి దందా?**

**-ఆధిపత్య పోరులో పోలీసుల రంగ ప్రవేశం**

**-గూడూరు శివారులో జేసీబీ, టిప్పర్లు స్వాధీనం.**

**-. ఆధిపత్య పోరుతో వెలుగులోకి అక్రమ వ్యవహారం**

**-టిడ్కో, జగనన్న లేఅవుట్ల చుట్టూ భారీగా తవ్వకా లు ప్రమాదాలు పొంచి ఉన్నాయంటున్న స్థానికులు.**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నియోజకవర్గంలో అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలు, తరలింపుపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ మట్టి. ఇసుక. మైనింగ్. తరలింపు వ్యవహారం పూర్తిగా ఆగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్న అక్రమ తవ్వకాలపై అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

–ఎమ్మెల్యే ఆదేశాలతో తాళమ్మగుడి వద్ద

నిలిపివేతనియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టి తవ్వకాలు, గ్రావెల్ తరలింపులు జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా గూడూరు పట్టణ శివారులోని తాళమ్మగుడి సమీపంలో కాలువ ఒడ్డున అక్రమంగా మట్టి తవ్వి లేఅవుట్‌కు తరలిస్తున్న వ్యవహారాన్ని అధికారులు అడ్డుకున్నట్లు తెలిసింది.

అయితే ఈ చర్యల అనంతరం కూడా పట్టణ శివారులోని కొన్ని ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు, తరలింపులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. –ఇంజినీరింగ్ కళాశాల వద్ద కలకలం

గూడూరు పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందినట్లు తెలిసింది. మట్టి తరలింపు నిర్వాహకుల మధ్య ఏర్పడిన ఆధిపత్య పోరు నేపథ్యంలోనే ఈ సమాచారం పోలీసులకు చేరినట్లు స్థానికంగా చర్చ



జరుగుతోంది. సమాచారం అందుకున్న గూడూరు రూరల్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ మట్టితరలింపునకు ఉపయోగిస్తున్న జేసీబీ, టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం మరోసారిచర్చనీయాంశంగా మారింది. గ్రూపులుగా ఏర్పడి,లక్షల్లో లాభాలు?

గూడూరుపరిసరప్రాంతాల్లోకొందరువ్యక్తులుగ్రూపులుగా ఏర్పడి అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు,నిబంధనలను పక్కనబెట్టి మట్టి తవ్వకాలునిర్వహిస్తున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

మట్టి తవ్వకాలకు జేసీబీలు, టిప్పర్లను వినియోగిస్తూ పెద్ద ఎత్తున మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, దీనివల్లప్రభుత్వానికిరావాల్సినఆదాయానికినష్టంవాటిల్లు తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బావులను తలపించేలా భారీ గుంతలుమరోవైపు టిడ్కో గృహాలు, జగనన్న లేఅవుట్ప్రాంతాలసమీపంలో మట్టి తవ్వకాలు విచ్చలవిడిగాసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీగా లోతుగా తవ్వడంతో బావులను తలపించేలా గుంతలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతున్నారు.

వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు చేరితే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, పశువులు ప్రమాదవశాత్తు గుంతల్లో పడే ప్రమాదం ఉన్నప్పటికీ సంబంధిత నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులుఆరోపిస్తున్నారు.

ఆదేశాలకే సవాల్?

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో కూడా ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం అధికారుల పర్యవేక్షణపై పలు ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా.. మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆధిపత్య పోరుతో బయటపడుతున్న అక్రమ దందా? మట్టి తరలింపు నిర్వాహకుల మధ్య ఏర్పడిన ఆధిపత్య పోరు కారణంగానే పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు సమాచారం ఇస్తున్నారనే చర్చ సాగుతోంది. ఈ పోటీ కారణంగా ఇప్పటివరకు తెర వెనుక ఉన్నట్లు భావిస్తున్న అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. అధికారులు ఈ వ్యవహారాన్ని కేవలం జేసీబీ,టిప్పర్లు స్వాధీనం చేసుకోవడంతోముగించకుండ, మట్టి ఎక్కడి నుంచి తవ్వుతున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి ఎంత మేర ఆదాయ నష్టం వాటిల్లింది? అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

ప్రభుత్వ భూములు, కాలువలు, లేఅవుట్లు, ఇతర ప్రాంతాల్లోఅక్రమంగామట్టి,గ్రావెల్తవ్వకాలుజరుగుతున్నాయా అనే అంశంపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్, పోలీసు శాఖలు సంయుక్తంగా తనిఖీలునిర్వహించాలనిస్థానికులుడిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, భారీ గుంతలకారణంగాభవిష్యత్తులోఎలాంటిప్రమాదాలు చోటుచేసుకోకుండావాటినిపూడ్చివేయడం లేదా భద్రతా చర్యలు చేపట్టాలనికోరుతున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగ్గయ్యపేట: పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డు చాకలి బజారు,14 వ వార్డు విలియంపేట లో అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు



తీసుకుంటోందన్నారు.

ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవలే భర్తను కోల్పోయిన మహిళలకు వెంటనే వితంతు పెన్షన్ మంజూరు చేసి, ప్రభుత్వంవారికుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. ఇందులో భాగంగా నాలుగు నూతన పెన్షన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా అందజేశారు.

"పేదవాడి ఇంటికి సంక్షేమం చేరాలి.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందాలి" అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్ అందని వారు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, ఆయనకు ప్రజలందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ పి వి వి డి ప్రసాద్, కౌన్సిలర్స్ నకిరకంటి వెంకట్, కాటగాని నరసింహారావు, మారెపల్లి శౌరి,బాషా, గింజుపల్లి కృష్ణ, పున్నా ఉపేంద్ర,గంగాధర్,శ్రీను మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తొండపు దశరథ జనార్ధన్ చేతుల మీదుగా 116 మందికి కళ్ళజోడుల పంపిణీ




ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగ్గయ్యపేట పట్టణంలో శ్రీ మేధా స్కూలు విద్యార్థిని విద్యార్థులకు జయప్రద ఫౌండేషన్ కళ్ళజోడుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టిడి జనార్ధన్.

గత నెలలో నిర్వహించిన జయప్రద ఫౌండేషన్ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటిలోపములు గుర్తించిన శ్రీ మేధా స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు స్కూలు ఆవరణలో ఫౌండేషన్ చైర్మన్ మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు తొండపు దశరథ జనార్ధన్ చేతుల మీదుగా 116 మందికి కళ్ళజోడుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది.

ఈ కార్యక్రమంలో దశరథ జనార్ధన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, భావి భారత పౌరులుగా మీరశీదరు ఆరోగ్యంగా ఉంటేనే దేశ భవిష్యత్తుకు పునాదులు వేస్తారని, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆశయశీ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ అని దానిలో భాగంగా సంజీవిని పథకం ద్వారా పేద ప్రజలందరినీ ఈ పథకంలోకి తీసుకువచ్చి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని కోరుకుంటున్న ముఖ్యమంత్రివర్యులు వారి ఆలోచన మేరకు మా వంతు సహాయ సహకారంగా గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థిని, విద్యార్థులకు మా వంతు వైద్య సేవలు అందిస్తున్నామని తెలియజేసినారు.

విద్యార్థినీ విద్యార్థులు అందరూ జయప్రద ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవలను, తమ ఆలోచనలు ముందుచూపు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా మీరు తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్నటువంటి సేవలు అభినందనీయమని పిల్లలు మాట్లాడుతూ అందరి హృదయాలను హత్తుకునే విధముగా వారి మాటలతొ వింటున్నవారికి ఆనందాన్ని పంచినారు.

ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు దూళిపాళ్ల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ జి. నారాయణరావు మాజీ ఏఎంసీ చైర్మన్ గింజపల్లి రమేష్, కృష్ణారావు, సుంకర సాయి సుధాకర్ ఫౌండేషన్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి
## సెప్టెంబర్ 3న చలో విజయవాడను విజయవంతం చేయాలి యుటిఎఫ్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల శాఖల ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జగ్గయ్యపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

జగ్గయ్యపేటలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని యుటిఎఫ్ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

తదుపరి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని కలిసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేయాలని, ఈ సమస్య పరిష్కారానికి తగిన కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు యం. కృష్ణయ్య మాట్లాడుతూ, తమిళనాడు రాష్ట్రంలో చేసిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ను రద్దు చేసే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. విద్యా హక్కు చట్టం సెక్షన్




23(1)కు సవరణ చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె. సుధానంద్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహించే స్పెషల్ టెట్‌లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అర్హత మార్కులను తగ్గించాలని, అన్ని వర్గాల ఉపాధ్యాయులకు సమాన పాస్ మార్కులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. లీల మాట్లాడుతూ, స్పెషల్ టెట్‌ను మాన్యువల్ విధానంలో నిర్వహించాలని, ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్ట్ ప్రాతిపదికన పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ సాహెబ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి యస్ డి రషీద, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షులు జి. ముక్తేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఏ. నరసింహారావు, పెనుగంచిప్రోలు మండల శాఖ ప్రధాన కార్యదర్శి చాగర్ల రామారావు, ఎన్ సుబ్రహ్మణ్య స్వామి, వై రవి, ఎం దేవదానం, టి ప్రసాద్ బాబు, వి దుర్గాప్రసాద్, డి రత్న ప్రసాద్, సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి, వి వి సుబ్బారావు, ఎండి మునీర్ బాషా, కె వెంకటరత్నం, కె వి బి చారి, పి ఆంద్రయ్య, పి వెంకటేశ్వర్లు, ఎం పరమేశ్వరరావు, సిహెచ్ వి సుబ్బారావు, జి నెహెమ్యా, బి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో డబ్బాకుపల్లి విలేజ్ లో పోలీసుల 'పల్లె నిద్ర'

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సున్నితమైన గ్రామాల్లో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ప్రజల్లో భద్రతా భరోసా కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా వత్సవాయి మండలంలోని డబ్బాకుపల్లి గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్సై పి .ఉమా మహేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలో రాత్రి బస చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సున్నిత ప్రాంతాలను




పరిశీలిస్తూ, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు లేదా వివాదాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగడమే పోలీసుల ప్రధాన లక్ష్యం. గ్రామాల్లో ప్రజలకు భద్రతపై పూర్తి నమ్మకం కల్పించేందుకు



అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. సున్నిత గ్రామాల్లో పోలీసులే ప్రజల మధ్య బస చేస్తూ భద్రతా చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పోలీసుల 'పల్లె నిద్ర' కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన విఫలం బి ఆర్ఎస్ నాయకుల నిరసన

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ మరియు మండల అధ్యక్షులు కరిపే శ్యాంసుందర్



కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అందుకు నిరసనగా సెప్టెంబర్ 2 నుండి 8వ తేదీ వరకు ముధోల్ నియోజకవర్గం లో నిరసన కార్యక్రమం ఉంటుందని. సెప్టెంబర్ 3వ తేది రోజు మండల కేంద్రం లోని వ్యవసాయ అధికారి కార్యాలయం ముందర నిరసన ఉంటుందని కావున బి ఆర్ ఎస్ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమన్ని విజయవంతం చేయాలని జడ్పీ మాజి చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిన్న రావ్, మాజీ ఎంపీపీ సాగర్, మాజీ ఎంపీటీసీ సాయన్న, మాజి సర్పంచ్ దిగంబర్,సోషల్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్,సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీ రాజేందర్ యాదవ్ ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్




ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు , ప్రీధ్వి రాజ్, శ్రీనివాస్ రాజన్ ,మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి నిర్మల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలు విస్తృతం చేయాలిఊటుకూరి ఉమా అన్నపూర్ణ

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ప్రతి గ్రామంలో వాసవి క్లబ్ లు ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) ఊటుకూరు ఉమా అన్నపూర్ణ అన్నారు. మంగళవారం స్థానిక వాసవి వాసవి కళ్యాణ కళ్యాణ మండపంలో జరిగిన ఓరుగంటి రీజనల్ కాన్ఫరెన్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమానికిప్రిసైడింగ్ ఆఫీసర్, రీజనల్ చైర్ పర్సన్ ఓరుగంటి చెన్నకేశవరావు అనంతలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఉమా అన్నపూర్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ 65 సంవత్సరాల క్రితం పదిమంది సభ్యులతో ఏర్పాటై నేడు అన్ని దేశాలలో, సేవలను అందిస్తుందని అన్నారు. వాసవి క్లబ్ చేరిన సభ్యులకు క్లబ్ చేస్తున్న పథకాలను వివరించారు. వాసవి క్లబ్లో చేరిన మెంబరు అకాల మరణం చెందితే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రూ 25 వేలరూపాయలు అందజేస్తుందని అన్నారు. ఐదుగురు మహిళలు గ్రూపుగా ఏర్పడి వ్యాపారం చేస్తే రెండు లక్షల 50 వేల రూపాయలు వడ్డీ లేకుండా రుణం అందజేస్తున్నమన్నారు. చిరు



వ్యాపారులకు 50వేల రూపాయలు, పేద విద్యార్థులకు చదువు నిమిత్తం పాతికవేల రూపాయలు వడ్డీ లేకుండా రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం రీజనల్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అనంతలక్ష్మి మాట్లాడుతూ తన పరిధిలో 9 వాసవి క్లబ్లు ఉన్నాయని, క్లబ్బులు అన్నియు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. ప్రసన్నారావు, చంద్రశేఖర రావు, భవనారి సత్యనారాయణ, కాసుల ప్రసాదరావు, ఆయా క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను సత్కరించి మెమొంటోలను బహుకరించారు.

## జూబ్లీహిల్స్ డివిజన్లో మీటింగ్ ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ రాజేందర్ యాదవ్





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డిసిసి ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కార్మిక నగర్ డివిజన్ కి అబ్జర్వర్ గా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారు ఈరోజు జూబ్లీహిల్స్ డివిజన్‌లోBoothnumbers(180,181,179,178,186,189,150,151,196,110,111,112,113,114,115,116,93,95,97,98)సందర్శించారు SIR గురించి ఓటరికి ఓటు ప్రముఖ్యత ఓటు ప్రతి ఒకరి హక్కు గురించి వారి సలహాలు సూచనలు పై తెలియచేయండి జరిగింది.

ఈ కార్యక్రమం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్మికనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అందాలు సాబీర్, విజయ్, రాములు రోషి రెడ్డి కాంగ్రెస్ అందరు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పై అక్రమ కేసు పెట్టడం సిగ్గుచేటు – ఎంపీ బలరాం నాయక్
## ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలి – ఎమ్మెల్యే మురళి నాయక్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో బీజేపీఆరెస్సెస్ శ్రేణులు వ్యవహరించిన వివక్షాపూరిత వైఖరిని ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు చేపట్టిన ఈ ఆందోళనలో ముఖ్య ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీజేపీ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీ బలరాం నాయక్: "సామాజిక న్యాయం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం గళమెత్తిన రాహుల్ గాంధీపై



బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటూ తప్పుడు కేసులు బనాయించడం లజ్జాకరం. ఈ ధర్నాలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్యా ఉమా నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 9వ తేదీన నంద్యాలలో జరిగే ఏపీఎంఎఫ్ జిల్లా మహాసభల

# కరపత్రాలను విడుదల చేసిన జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



పాములపాడులోని, ప్రెస్ క్లబ్ లో ఈనెల 9వ తేదీన నంద్యాలలో జరిగే ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్)జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ నందికొట్కూరు కో- కన్వీనర్ బి.పక్కిరయ్య ఆధ్వర్యంలో జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, జి.గోవిందు, భావన వినోద్ కుమార్, కే.అంకన్న, కే.మోషే, బి.స్వాములు, షేక్.మహమ్మద్ రఫీ, షేక్.మహబూబ్ బాషా, జి.సాయి కృష్ణ, రాయపాటి మురళీమోహన్, జి.ప్రవీణ్ కుమార్, డక్కా.శ్రీకాంత్, ఎం.వెంకట రమేష్, ఎం.రాము గౌడ్, వై.శివారెడ్డి, ముద్రగడ.శ్రీనివాసరావు, నాగ స్వామి నాయక్, బలరాం, జూపాడుబంగ్లా మధు, తదితరులు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ నంద్యాలలో జరిగే మహాసభలో మీడియా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు సామాజిక పెన్షన్లు మంజూరు చేయాలని, గతంలో ఉన్న మాదిరిగా రైల్వే పాసులు మంజూరు చేయాలని, తదితర అన్ని అంశాలపై చర్చించి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందనీ అన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వివిధ సంస్థల చైర్మన్లు, తదితర ప్రముఖులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.

ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎమ్ఎఫ్) వ్యవస్థాపకులు & రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ.ఢిల్లీ బాబు రెడ్డి, ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మద్దిలేటి, నంద్యాల జిల్లా ఆహ్వాన కమిటీ కన్వీనర్ పి.నాగవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ లు పి.శివకుమార్ రెడ్డి, సీ.ఎం.శ్రీనివాసులు, మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కమిటీలసభ్యులుహాజరవుతారన్నారు. కాబట్టి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, ఆహ్వాన కమిటీ కోరింది.

# జలంతోనే జీవనం సాధ్యం.అభివృద్ధే కూటమి ప్రభుత్వ నినాదం.

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

-ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుసన్యాసి పిన్నెల్లీ ఇకనైనా బుద్ది మార్చుకో.24 గంటలు తాగునీరివ్వడమే లక్ష్యం.-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనవందరెడ్డిఅమృత్ 2.0 పైలాన్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యే జలంతోనే జీవనం సాధ్యపడుతుంది, అందుకు తగిన రీతిగా సాగు తాగు నీటి ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. మంగళవారం మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ స్కీం 2.0, యూఐడిఎఫ్ దాదాపు 153.47 కోట్ల నిధులతో తాగునీటి అవసరాల కోసం నిర్మిస్తున్న వాటర్ గ్రిడ్ కు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి స్థానిక మెయిన్ రోడ్ లోని శ్రీనివాస మహల్ సెంటర్ నందు శంకుస్థాపన చేసి, పైలాన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ రానున్న కాలంలో దాదాపు 15,374 కుళాయిలు ద్వారా ప్రజలకు శుద్ధ జలాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ. 47 కోట్లతో పట్టణంలో డ్రైనేజీ,రోడ్లను ఆధునికరిస్తున్నామని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని, జాతీయస్థాయిలో అవార్డులు అందుకోవటం ప్రశంసనీయమన్నారు. వెనుకబడిన మాచర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ నెలలోనే





వరికపూడిశెలకు సంబంధించి మరికొన్ని అనుమతులకు నివేదికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి నినాదంతో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ.., గతంలో ఎన్నడూ చూడని మంచి పనులకు శ్రీకారం చుడుతున్నామని ఎంపీ వివరించారు.

సన్యాసి పిన్నెల్లీ ఇకనైనా బుద్ధి మార్చుకో- ఎమ్మెల్యే జూలకంటి సన్యాసి పిన్నెల్లీ ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకుంటారని మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. వరికిపూడిశెలపై అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకునేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూటకపు హామీలతో ఐదేళ్లు కాలయాపన చేసి.., నువ్వు చేసిన మోసానికి ప్రజలు బాగా బుద్ది చెప్పారని మండిపడ్డారు. ప్రాజెక్టు రావలసిన కొన్ని అనుమతులు రాగానే పనులు కచ్చితంగా ప్రారంభించి, సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. అలానే ప్రజలు ఒక్క ఓటుతో రాష్ట్ర రూపురేఖలు మారాయన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు పరుగులు పెడుతున్నాయని, సంక్షేమం, అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. 500 ఎకరాల్లో టెక్స్ టైల్ పార్క్ ను పట్లవీడు వద్ద ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. టిడ్కో ఇల్లు పాడుబెట్టిన వైసీపీ నాయకులకు చెంప చెల్లుమనిపించేలా వచ్చే దసరా పండుగకు మరమ్మత్తులు పూర్తి చేసి, లబ్దిదారులకు ఇండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సాగునీటి పంపిణీ సంఘం చైర్మన్ పంగులూరి అంజయ్య, సొసైటీ అధ్యక్షులు కుర్రి శివారెడ్డి, మార్కెట్ మార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ధారు నాయక్, యెనుముల కేశవ రెడ్డి, కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, పోలూరి నరసింహారావు, అన్వర్, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్,ఎం ఎస్పీ నూతన మండల కమిటీ ఎన్నిక





త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, జిల్లా ఇన్‌చార్జ్ జన్ను దినేష్ మాదిగ మరియు ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో, మండల ఇన్‌చార్జులు ఇస్సాంపల్లి సాయి, సోమరపు లింగన్న మాదిగ సమక్షంలో తొర్రూరు మండలంలో ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్పీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

ఎం ఆర్ పి ఎస్ తొర్రూరు మండల అధ్యక్షునిగా పోలేపల్లి గ్రామానికి చెందిన పందుల విజయ్ ని అధికార ప్రతినిధిగా గూడెల్లి మధు మాదిగ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా ఎం ఎస్పీ తొర్రూరు మండల అధ్యక్షునిగా నకరికంటి ఆంజనేయులు, అధికార ప్రతినిధిగా సంకినేని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మండలంలోని సీనియర్ నాయకులు బచ్చలి వెంకన్న, మంద యాకమల్లు పాల్గొన్నారు.తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ఎం ఆర్ పి ఎస్ మరియు ఎం ఎస్పీ నాయకులు, కార్యకర్తలు హాజరై నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాదిగల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# కుబీరు మండలం లోని చోండి గ్రామంలో చోరీ 2 నిందుతుల రిమాండ్.

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

కుబీరు మండల్లోని చోండి గ్రామంలో దాసరి రాజశేకేర్ చోండి గ్రామానికి చెందిన వ్యక్తి నిన్న అనగా 31.08.2026 రోజునా సాయంత్రం 6 గంటలకు తన ఇంటికి తాళం వేసి వాళ్ళ అత్త గారి ఇంటికి వెళ్ళాడు. తర్వాత రోజు 1.09.2026 నా తనకు తెలిసినది అతడి ఇంట్లో దొంగతనం అయిందని అతడు పిఎస్. కు వచ్చి పిటిషన్ ఇచ్చాడు.

చొంది గ్రామానికి చెందహీన ఇద్దరు వ్యక్తులు1. అల్లూవార మహేష్ నా/శీ లక్ష్మణ్ వయస్సు: 33 సంవత్సరాలు కులం: చాకలి వృత్తి: కూలీ నివాసం: చొంది గ్రామం, కుబీర్ మండల్,2. దాసరి మహేష్ o/శీ ఆనంద్, వయస్సు: 40 సంవత్సరాలు కులం: ఎస్టి వృత్తి: కూలీ నివాసం: చొంది గ్రామం, కుబీర్ మండల్, నిర్మల్ జిల్లా ఇద్దరు వ్యక్తులు చెడు వ్యాసనాలకు అలవాటు పడి డబ్బూలు లేకపోవడం తో ,గ్రామంలో చిన్న చిన్న దొంగతనాలు చేసహేవారు.

ఈ క్రమంలో 01 -09 -2026 తెల్లవారుజామున సుమారు 03 :00 గంటలకు చొంది గ్రామంలో దాసరి రాజశేకర్ ఇంటికి వెళ్ళి , ఎవరూ లేని సమయంలో ఇంటి తాళం పగల కొట్టి ఇంట్లో ఉన్న సుమారు రూ.1 500 నగదును చోరీ చేసినట్లు విచారణలో వెల్లడైంది.

చోరీ జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామస్తులను విచారించి, ఘటన జరిగిన సమయంలో గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగిన వ్యక్తుల గురించి ఆరా తీశారు. గ్రామస్తుల నుంచి సేకరించిన సమాచారం మరియు వారి వాంగ్మూలాల ఆధారంగా అల్లువర్ మహేష్ ,దాసరి మహేష్ పై అనుమానం రావడంతో, పోలీసులు వారు వారి గురించి వెతికి వారిని అదుపులోకి అదుపులోకి



విచారించారు.

పోలీసుల విచారణలో దాసరి మహేష్ ఇంటిని పగల గొట్టి నగదు చోరీ చేసినట్లు నేరాన్ని అంగీకరించారు. చోరీ చేసిన నగదును వారి 1500/- స్వాధీన పరచుకున్నారు.

నిందితులను అరెస్ట్ చేసి, కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కుబీరు పోలీసులు తెలిపారు.

# తక్కలపల్లి గ్రామంలో కసనాబాధగంగాధర్ దివ్యల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై

# శుభాకాంక్షలు తెలిపినా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జగిత్యాల రూరల్ మండలం తక్కల పల్లి గ్రామంలో కసనబడ గంగాధర్ దివ్య గార్లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై శు భాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి

సర్పంచ్, ఉప సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం రమణ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మహేష్ వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టి ప్రజలు, మూగ జీవుల ప్రాణాలు కాపాడండి...

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

హద్దు అదుపు లేని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఫారెస్ట్ భూములలో గుట్టలను పిండి చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతూ విచ్చలవిడిగా అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్టాలని పశువులు జీవాలు మూగ ప్రాణులతోపాటు మనుషుల ప్రాణాలను కూడా హరించి వేస్తున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని ఎర్రుపాలెం మండల తాహశీల్దారు కార్యాలయశీ నందు వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.భట్టి ఇలాకాలో సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకుండా గాలికి వదిలి



వేయటంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మట్టి మాఫియా చెడ్డపేరు తెస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం, అధికార పార్టీ అండదండలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తూ సదరు అక్రమార్కులు ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకుండా ఉండటం వెనుక కారణమేంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గతంలో అక్రమ తవ్వకాల గురించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు పాదయాత్రలు నిర్వహించి పలుమార్లు స్థానిక తహసిల్దార్,జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారన్నారు.సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి భవిష్యత్తు పోరాటాలకు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,దూదిగం బసవయ్య, షేక్ లాల్ సాహెబ్, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెన్నేరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

# చేసిన పెనమలూరు ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ ...

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పేదలు,వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పెనమలూరు లిఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ అన్నారు,తెన్నేరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు,పింఛన్లను ఇంటి వద్దకే అందిస్తూ వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు...

పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని,అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని



పేర్కొన్నారు,ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు...

కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్ కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు...

# రేవంత్ రెడ్డీ మాట్లాడిన 'నంది ఎవరో.. పంది ఎవరో' అన్న మాటలకు సమాధానం మీ

# 1000 రోజుల పాలనే తేటతెల్లం అయింది.- జగిత్యాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ ఆరోపణ

త్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

మైకు దొరికిన ప్రతిసారీ కేసీఆర్ పై అక్కసు వెళ్లగక్కడం, వ్యక్తిగత దూషణలకు దిగడం ద్వారా నీ స్థాయి ఏమాత్రం పెరగదు అని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....

కెసిఆర్ గారికి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంటదని అన్నారు. తెలంగాణ స్వరాష్ట్రని సాధించిన నాయకుడు కేసీఆర్ ని ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ మరి తెలంగాణ రాష్ట్ర సాధనలో రేవంత్ రెడ్డి పాత్ర ఏంటి అని అన్నారు...?

రేవంత్ రెడ్డి 1000 జన్మలెత్తినా కూడా కేసీఆర్ గారి తో సరితూగవు అని అన్నారు. పాలన ఎలా చేయాలో అని ఆలోచన పక్కనబెట్టి మైకు దొరికితే చాలు కెసిఆర్ ఫ్యామిలీ ని తిడుతూ కాలయాపన చేయడం తప్ప ఆరు గ్యారెంటీలు 420 హామీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదు అని అన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజులైనా కూడా అమలు చేయలేదు నువ్వు నందివో పందివో అని నీ వెయ్యి రోజుల పాలనలోనే తేటతెల్లమైందని అన్నారు. తెలంగాణ సాధించిన అటువంటి నాయకుడు కేసీఆర్ గారు నిజంగా నందీశ్వరుడు మరియు తెలంగాణ జాతిపిత అని అన్నారు కెసిఆర్ గారి పై నోరు పారేసుకోవడం చాలా సులభం కానీ ఆ కేసిఆర్ లాగా పాలన చేయడం రేవంత్ రెడ్డి వల్ల కాదు అని అన్నారు. ప్రజలు విసిగించుకునే విధంగా తెలంగాణ ప్రజలచే అతి తక్కువ సమయంలో ఎక్కువ తిట్లు తిన్న ముఖ్యమంత్రిగా ఎవరైనా ఉన్నారు అంటే రేవంత్ రెడ్డి మాత్రమే... చిల్లర మాటలు బూతు మాటలు ఇప్పటికైనా మాట్లాడడం ఆపి సూర్యుడు మీద ఉమ్మితే తిరిగేది నీ మీద పడుతుందని సూర్యుడు యొక్క తేజస్సు ఏమాత్రం తగ్గదు అని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ఊరికి వెళ్ళిన ఏ పల్లె కెళ్ళిన మళ్ళీ కేసీఆర్ రావాలంటున్నారని రేవంత్ రెడ్డి లాంటి చిల్లర బూతు మాటలు మాట్లాడి నాయకుడు వద్దు అంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు కేసీఆర్





నాయకత్వమే శ్రీరామరక్ష అని, కెసిఆర్ ఖపై అన్న మాటలకు వెంటనే బేషరతుగా రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# డీజీపీ సూచనలపై నిర్మల్ జిల్లా ఎస్పీ సెట్ కాన్ఫరెన్స్



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

రాష్ట్ర డీజీపీ నిర్వహించిన రెండు రోజుల సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాలు, సూచనలు, కార్యాచరణ అంశాలను క్షేత్రస్థాయి సిబ్బంది వరకు చేరేలా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా 90 రోజులు, 60 రోజుల కాలపరిమితి గల బీఎన్ఎస్ కేసులతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, కేసుల ఛేదన, నిందితుల అరెస్ట్, రికవరీ, దర్యాప్తు పూర్తి, చార్జిషీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి, డయల్–112 కాల్స్‌కు సకాలంలో స్పందించాలని, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.
ప్రతి ఎఫ్ఐఆర్ నుంచి చార్జిషీట్ వరకు నాణ్యతతో కూడిన దర్యాప్తు నిర్వహించి, కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు సిబ్బంది చేస్తున్న మంచి పనులను గుర్తించి, వాటిని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు/ఇన్‌స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు, స్టేషన్ రైటర్లు, సీసీటీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీమ్, బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోల్ కార్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్30 అమలు

**- ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, బహిరంగ సభలు నిర్వహించరాదు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని 01 సెప్టెంబర్ 2026 నుండి 30 సెప్టెంబర్ 2026 వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.
సెక్షన్30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదనిసూచించారు. నిబంధనలనుఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠినచర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# అభివృద్ధి ఆగదుడ పెనమలూరు ప్రగతి పరుగులు ఆపదు
## పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది...ముదునూరుదూసరపాలెం రహదారి నిర్మాణానికి రూ. 1 కోటి నిధులతో ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు...
కాటూరు నుంచి ముదునూరు వెళ్లే ప్రధాన రహదారి నుంచి దూసరపాలెం గ్రామాన్ని కలిపే ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి...
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ మాట్లాడుతూ,గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులకు మళ్లీ వేగం తీసుకొచ్చామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు...
అదేవిధంగా ముదునూరు నుంచి జాబర్లపూడి వరకు రూ. 17 లక్షల నిధులతో ప్రధాన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు...
నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దాదాపు లిరూ. 12 కోట్ల విలువైన అభివృద్ధి పనులను వరుసగా ప్రారంభిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్ ఏ.ఎం.సి. చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు

# నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన సోమశేఖర్



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పుంగనూరు పట్టణానికి చెందిన మాజీ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సోమశేఖర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సోమశేఖర్ కు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు పులిరెడ్డి నరేంద్రకుమార్‌రెడ్డి సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సోమశేఖర్‌తో పాటు ఆయన అనుచరులు కార్యకర్తలు బీజేపీకి మద్దతుగా నిలిచారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్‌శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మధన్‌మోహన్, పుంగనూరు మండల రూరల్ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 5వ జిల్లాస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో భైంసా పట్టణానికి చెందిన ప్రముఖ విద్యా సంస్థ ఆల్ఫోర్స్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.
ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెరిట్ సర్టిఫికెట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల నుండి వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు వివిధ ఆసనాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి న్యాయ నిర్ణేతలను ఆకట్టుకున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు యోగా, క్రీడలకు కూడా తమ సంస్థ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, యోగా వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, భైంసా పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, యోగా గురువులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# అనారోగ్య సమస్య భరించలేక వ్యక్తి హత్మ హత్య

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నిజామాబాదు జిల్లా పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామానికి చెందిన కురుమ చిన్న గంగారం అనే వ్యక్తి ఆస్తమా ఆరోగ్య సమస్యల బాధ భరించలేక ఉదయం 6:00 సమయంలో తన పొలానికి వెళ్లి అక్కడ గుర్తు తెలియని పురుగుల మందు తాగడం జరిగింది . దాన్ని గమనించిన పక్క పొలం వాళ్ళు వెంటనే చిన్న గంగారం కుటుంబ సభ్యులు తెలియజేయడం జరిగింది, చిన్న గంగారం ఇంటి వాళ్ళు వెంటనే స్పందించి అతని బోధన్ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరిస్థితి విషమంగా మారిందని నిజామాబాద్ ఆసుపత్రికి తరలించగా అతను అక్కడ మరణించారు. చిన్న గంగారం కుమారుడు పిరియదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్ ఐ అన్నారు.

# పుంగనూరులో వైభవంగా రాఘవేంద్ర స్వామి ఊరేగింపు





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పుంగనూరు పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వీధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో గురు రాఘవేంద్ర స్వామి జయంతి మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారి మూల విగ్రహానికి ఉదయాన్నే విశేష అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా స్వామివారిని అలంకరించారు అనంతరం స్వామివారికి మహా మంగళహారతులు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు సోమవారం రాత్రి ఆలయం వద్ద ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు హైస్కూల్ వీధి, బ్రాహ్మణ వీధి, నగరి వీధుల మీదుగా సాగింది. మంగళ వాయిద్యాల, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపుగా వచ్చిన స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అడుగడుగునా మహా మంగళహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటరమణరావు, శంకరరావు, మురళీధర్, శీను స్వామి, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు

# ఎలగందులలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ముగిసిన అన్న అక్క మెంటారింగ్ ప్రోగ్రాం





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

కరీంనగర్ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్ సైన్సెస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు 28 మంది, 15 రోజులపాటు కరీంనగర్ జిల్లా ఎలగందుల్ మోడల్ స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై హై స్కూల్ విద్యార్థులకు బోధన చేసి ఔరా అనిపించారు
ఈ సందర్భంగా ఎలగందుల పాఠశాల ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తిప్పని శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ఈ హరీష్ మరియు ఇంగ్లీష్ పిజిటి మధుకర్ ఈ వ్యాలిడిక్టరీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఎస్ఆర్ఆర్ కళాశాల నుండి అన్న అక్క మెంటార్ మానిటర్ చేసిన డాక్టర్ పడాల తిరుపతి మరియు డాక్టర్ అందెబుంగ తిరుపతి, విద్యార్థులు కలిసి పాఠశాల ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ 15 రోజులపాటు ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు మా పాఠశాల విద్యార్థులకు ముఖ్యంగా తొమ్మిదవ, ఎనిమిదో, ఏడవ మరియు ఆరవ తరగతి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన కంప్యూటర్ ద్వారా విద్యను అందించారు. సర్టిఫికెట్లను కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ టీచింగ్ ఇంటర్నల్ షిప్ ప్రోగ్రాం ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ లెర్నింగ్ అన్న అక్క మెంటార్ షిప్ ప్రోగ్రాం అనే పేరుతో తెలంగాణ ప్రభుత్వం అందజేసిందని, ఈ 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఎస్ ఆర్ ఆర్ కళాశాల విద్యార్థులు అద్భుతంగా బోధించి విద్యార్థుల మన్ననలను పొందారని ఎలగందుల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ కొడిమ్యాల శ్రీనివాస్ పేర్కొన్నారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి లైఫ్ సైన్సెస్ విభాగంలో వృక్షశాస్త్ర విద్యార్థులు ప్రోగ్రాం అన్నా అక్క మెంటార్ షిప్ కార్యక్రమంలో 15 రోజులపాటు ఎలగందుల మోడల్ స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విద్యార్థులకు విద్యను కంప్యూటర్ ద్వారా అందించి మంచి ప్రతిభ కనబరిచారని ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతిని అభినందించారు. ఈ కార్యక్రమం ఎస్ ఆర్ ఆర్ కళాశాల కరీంనగర్ జిల్లా అన్న అక్క మెంటార్ షిప్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మధు రాజేష్ గారి నేతృత్వంలో కళాశాల నోడల్ ఆఫీసర్ డాక్టర్ మీసాల మల్లారెడ్డి, డాక్టర్ ఎం ఆంజనేయులు, డాక్టర్ గుర్రం రాజేందర్ సహకారంతో విజయవంతంగా 15 రోజులు పూర్తి చేసుకున్నారని లైఫ్ సైన్స్ విద్యార్థుల అన్నా అక్క మెంటార్ షిప్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి పేర్కొన్నారు. తదనంతరం విద్యార్థులు 15 రోజుల కాలంలో పొందిన అనుభవాలను నెమరు వేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ విద్యార్థులను, నోడల్ అధికారులను, లైఫ్ సైన్సెస్ ఎలగందుల మోడల్ స్కూల్ విద్యార్థుల పక్షాన మెంటార్ డాక్టర్ పడాల తిరుపతిని అభినందించారు.

# ప్రజారోగ్యం, పాదర్శక పాలనే ధ్యేయం..!







**- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**
**- రూ.98 లక్షల నిధులతో నిర్మించిన భవనాలు ప్రారంభం..!**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

ప్రజారోగ్యం, పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం మండల పరిధిలో ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నాగులవరం పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీ నందు రూ. 55 లక్షల నిధులతో ఐటీడీఏ శ్రీశైలం వారు నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొప్పునూరు గ్రామంలో రూ. 43.6 లక్షల నిధులతో నిర్మించిన స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను స్వర్ణ గ్రామ సిబ్బంది తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల లక్ష్మీ శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వీరాస్వామి, కొల్లూరి వెంకట్రామయ్య, వస్తపూరి శ్రీరామూర్తి, గొట్టిముక్కల బాబు, శీలం బైయమ్మ, గండిబోయిన వెంకటేశ్వర్లు, డీలర్ వెంకటేశ్వర్లు,వట్టికుండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత

**- విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండాలి**
**- పది పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి**
**- పీఏసీఎల్ భూ బాధితుల వివరాలు సమగ్రంగా సేకరించాలి:**
**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.
తరగతి గదులు, వసతిగృహం, పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్, మిగిలిన పాఠ్యాంశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత గడువులోగా సిలబస్ పూర్తి చేసి, పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే గుర్తించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. పదో తరగతి విద్యార్థినులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. పాఠశాలలో అందుతున్న వసతులు, భోజనం నాణ్యత, చదువులో ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోర్డు మీద గణిత లెక్కలు రాయించి విద్యార్థినుల సామర్థ్యాన్ని పరిశీలించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించి పెన్నులను బహుమతిగా అందించారు. పరీక్షల గురించి ఆందోళన చెందకుండా రోజువారీ చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పాఠ్యాంశాల్లో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని, అర్థం చేసుకుని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థినులకు సూచించారు. అంతకుముందు తానూరు మండలం మొగిలి గ్రామంలోని విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో పీఏసీఎల్ (పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్) భూ బాధిత రైతులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూ సమస్యలను ఆయనదృష్టికి తీసుకువచ్చారు. బాధిత రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించి, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోల ద్వారా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే సంబంధిత భూములకు సమగ్ర సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి బాధితుల నుంచి వివరాలు తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని కలెక్టర్ చెప్పారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మొగిలి గ్రామంలో రోడ్ల మరమ్మతులకు సంబంధించి గ్రామస్థులు అందించిన వినతిని కలెక్టర్ స్వీకరించారు. సమస్యను పరిశీలించి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విఠలేశ్వర ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖఅధికారిభోజన్న,తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,సెప్టెంబర్,02, 2026

www.trinetnews.com

## అన్నం పరబ్రహ్మ స్వరూపం మిగులు భోజనం ఏర్పాటు చేయడం మహాభాగ్యం

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం లో శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కాసా శ్రీనివాసరెడ్డి పాలుగుళ్ల అనంతమ్మ విశ్రాంత ఉపాధ్యాయుల మనుమరాలు కాసా దాక్షిణ్యా రెడ్డి 2 వ పుట్టినరోజు సందర్భంగా మిగులు భోజనము మరియు హీరో హోండా షోరూం యజమాని శ్రీనివాసులు గృహప్రవేశంలో పంట శివమల్లారెడ్డి గృహప్రవేశంలో మిగులు భోజనము గిద్దలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ ముందు బాగాన అన్నార్తుల కోసం సోమవారం రాత్రి ఏర్పాటు చేశామని దాదాపు 200 మందికి పైగా భోజనం చేశారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. ఎలాంటి శుభకార్యాలలో మిగిలిన భోజనాన్ని మాకు తెలియజేసినట్లయితే తప్పకుండా భోజనాన్ని వృధా కాకుండా ఆకలితో ఉన్నటువంటి ప్రజలకు ఆకలి నింపిన వారమవుతామని తెలిపారు. శ్రీ శ్రీ భగవాన్ కాశినాయన కూడా తిరుగుచున్నటువంటి సమయంలో ఎన్నో పురాతన దేవాలయాలు అభివృద్ధి చేసి అక్కడ వచ్చే భక్తులకు ఆకలితో ఇబ్బంది పడకుండా భోజనం ఏర్పాటు చేసేవారని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. మిగులు భోజనాలు ఉంటే ఈ 9441932390 నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరువ రమణారెడ్డిసమయంకేటాయించిఅన్నంఅయిపోయేంతవర కు సేవా కార్యక్రమము నిర్వహించారు. మిగులు భోజనాలు ఆరగించిన ప్రజలు చాలా మంచి పని చేస్తున్నారు ఇలాంటి పని చేయడం వల్ల ఎంతోమంది మాలాంటి ఆకలిగొన్న ప్రజలకు అందుబాటులో తెచ్చి పెట్టి మా కడుపు నింపినందుకు వ్యవస్థ చేస్తున్నటువంటి ఇరువురిని అభినందిస్తూ ఆశీర్వదించారు. అన్నం మిగిలిందని తెలిపినందుకు ముగ్గురికి బి యస్ నారాయణరెడ్డి, ఏరువ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ వద్ద తగిలించిన పార్టీ జెండాలను తొలగించాలి

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి





ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

వెలుగొండ ప్రాజెక్టు దోర్నాల మండలం, గంటవానిపల్లి వద్ద గల ఫీడర్ గేట్ల వద్ద బీజేపీ పార్టీకి చెందిన జెండాను తగిలించడాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా ఖండించారు.ఆయన కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ.“వెలు గొండ ప్రాజెక్టు బీజేపీ వారి కూటమి నాయకుల చందాలతో ఏర్పాటు చేయలేదు. అదే అక్కడ భారతదేశ జాతీయ జెండాను ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది .ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ చెల్లించిన పన్నుల ద్వారా, ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టు. నిన్న ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు జలాలను విడుదల చేసి జాతికి అంకితం చేశారు. ఆ వెంటనే బీజేపీ నాయకులు ఏదో తమ ప్రాంతాన్ని తామే ఉద్ధరించినట్లుగా అక్కడ పార్టీ జెండాలు తగిలించడం విడ్డూరంగా ఉంది.“ అని అన్నారు.“దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక భారీ ప్రాజెక్టులను ఏర్పాటు చేసింది. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ తన హయాంలో కట్టిన ఏ ప్రాజెక్టు పైనా పార్టీ జెండాలు పెట్టలేదు. కేవలం పార్టీ నిధులతోనే ఈ ప్రాజెక్టును కట్టినట్లుగా జెండాలు ఏర్పాటు చేసుకోవడం సరికాదు. ప్రజాధనంతో ఏర్పాటు చేసే ఏ సంస్థపైనా, ఏ ప్రాజెక్టుపైనా పార్టీ జెండాలు పెట్టడం ఎంతవరకు సమంజసం?“ అని ప్రశ్నించారు.

ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన వెలుగొండ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రజాప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న,సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



రైతులు, మహిళలు, యువత, పేదలు, బలహీన వర్గాల సంక్షేమమే కేంద్రంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యావైద్య రంగాల అభివృద్ధి, బీసీ కులగణన, సామాజిక న్యాయం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రజాప్రభుత్వం కొనసాగుతుంది.

## మానవత్వం చాటుకున్న కమిషనర్ రమణబాబు



ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ కాలనీ సచివాలయ పరిధికి చెందిన మిట్టమీదిపల్లి గ్రామవాసి కాకర్ల గోవిందమ్మ నంద్యాలలోని ఉదయానంద ఆసుపత్రిలో గుండె చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆదేశాల మేరకు అర్బన్ కాలనీ స్వర్ణ వార్డ్ సచివాలయ విద్యుత్ శాఖ ఉద్యోగి షేక్ రహీం భాషా నంద్యాలకు వెళ్లి సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పటికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకున్న కమిషనర్ రమణబాబు సేవాభావాన్ని పలువురు అభినందించారు.

## పుంగనూరులో ఈనెల 4న ఉచిత గుండె పరీక్షలు

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



పుంగనూరు పట్టణంలో ఈ నెల 4న ఉచిత గుండె వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ శివ తెలిపారు. మంగళవారం డాక్టర్ శివ మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. గుండె సంబంధిత సమస్యలు, అనుమానాలు ఉన్న వారు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా అవసరమైన వారికి వైద్యుల సూచనలు, సలహాలు అందిస్తామని తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలను ఉచితంగా చేయించుకునే ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శివ కోరారు.

## తానూరు రైతుల సమస్యపై స్పందించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ -

## రైతుల తరపున ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

తానూరు మండల రైతుల సమస్యపై స్పందించి మొగిలి గ్రామానికి వచ్చిన నిర్మల్ జిల్లా కలెక్టర్ మరియు భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ కు తానూరు మండల రైతుల తరపున మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిన్న తానూరు మండల వివిధ గ్రామాల రైతులు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. తానూరు మండలంలోని కొన్ని గ్రామాలు మరియు ముధోల్ నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో సుమారు 20 సంవత్సరాల క్రితం పంజాబ్ రాష్ట్రానికి చెందిన పేర్లెస్ కంపెనీ వారు సుమారు 2500 ఎకరాల వరకు తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు. కొన్న తర్వాత ఆ భూములను అమలు చేసుకోలేదు.

ఆ కంపెనీ లావాదేవీలపై కొన్ని అభ్యంతరాలు రావడంతో బ్యాంకు అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఒక కమిటీని వేసి, ఆ కంపెనీ కొన్న భూములే కాకుండా ఆ సర్వే నంబర్లలోని మొత్తం భూములను ప్రొహిబిషన్ లో పెట్టింది. దీని కారణంగా భూములు అమ్మని రైతులకు కూడా అన్యాయం జరిగింది. వారు ఇతరులకు అమ్ముకోవడానికి నిషేధం విధించారు. పట్టాదారు చనిపోతే వారసులకు పట్టా అమలు కాలేదు. పట్టా అమలు కానందున ప్రభుత్వం ఇస్తున్న ఏ సాయం అందలేదు, బ్యాంకులలో రుణం కూడా దొరకలేదు. దళిత బస్తీలో భూములు కొన్న వారికి కూడా రిజిస్ట్రేషన్ అయినా పట్టా అమలు కాలేదు. ఉదాహరణకు ఒక సర్వే నంబర్ లో 10 ఎకరాలలో నలుగురు పట్టాదారులు ఉంటే, ఒకరు 2 ఎకరాలు అమ్మితే మిగిలిన ముగ్గురు అమ్మకపోయినా మొత్తం 10 ఎకరాలకు లాక్ పెట్టారు. ఇలా సుమారు 2000 నుండి 2500 ఎకరాలకు ముధోల్ నియోజకవర్గంలో సుమారు 1000 మంది రైతులకు నష్టం జరిగింది.

ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఇది చాలా సీరియస్ సమస్య అని, వెంటనే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ గ్రామాలకు వచ్చి రైతులతో ముఖాముఖి మాట్లాడి పరిష్కారం చూస్తామని హామీ ఇచ్చారు.

అదే క్రమంలో ఈరోజు తానూరు మండలంలోని మొగిలి గ్రామానికి నిర్మల్ జిల్లా కలెక్టర్, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్, తానూరు తహసిల్దార్, ఎంపీడీవో మరియు ఇతర అధికారులు వచ్చారు. ఈ కార్యక్రమంలో మొగిలి, కొలూరు, జారీ బి, హిప్నెల్లి తండా, బెంబర్, బోసి, మహాలింగి, కొలూరు తండా, తానూరు మరియు ఇతర గ్రామాల రైతులు పాల్గొని తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యలన్నీ నోట్ చేసుకున్నామని, అతి తొందరలో ఇలా అన్యాయం జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని రిపోర్టు తయారు చేస్తామని, ఆ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్











రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్తామని, అవసరమైతే కేంద్రంలోని రిటైర్డ్ జడ్జి అధ్యక్షతన ఉన్న కమిటీకి కూడా నివేదిక పంపి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు.

## పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## సంఘటితంగా ముందుకు సాగితేనే హక్కులు, అవకాశాలు సాధ్యం: ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నర్సింహులపేట మండలంలో

పద్మశాలి సమాజం సామాజిక, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా, సంఘటితంగా ముందుకు సాగినప్పుడే హక్కులు, అవకాశాలను సాధించుకోవచ్చని పేర్కొన్నారు.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న, మండల అధ్యక్షుడు బత్తుల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల యాకయ్య ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ డా. రామచంద్రు నాయక్‌కు పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని సమస్యలను సంఘటితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలి యువత విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.పద్మశాలి సంఘం మరింత బలోపేతం కావడానికి నాయకులు, సభ్యులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.

భావోద్వేగానికి గురైన జిల్లా అధ్యక్షుడు

సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న గతంలో వివిధ రాష్ట్రాల్లో సంఘం కోసం పనిచేసిన రోజులను గుర్తుచేసుకుంటూ మాట్లాడిన సమయంలో ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. సమాజం కోసం తాను చేసిన సేవలు, ఎదుర్కొన్న అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనవడం సమావేశంలో ప్రత్యేకంగా నిలిచింది.జిల్లా పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశంలో సంఘం నాయకులు, ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం భవిష్యత్ కార్యాచరణ, సామాజిక అభివృద్ధి, సభ్యుల సమస్యలు, చేనేత రంగానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు కొండబత్తిని జగదీశ్వర్ ప్రముఖ సైకియాట్రిస్ట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ పరికిపండ్ల అశోక్ కుమార్ కోప జిల్లా అధ్యక్షులు ప్రముఖ వైద్యులు కూరపాటి రమేష్ పట్టాభి లక్ష్మణ్ చలిమల్ల నారాయణ జిల్లా ఉపాధ్యక్షులు కాముని.కుమారస్వామి డోర్నకల్ మండలం అధ్యక్షులు నాద శ్రీనివాస్ మరిపెడ మండల అధ్యక్షులు దిగజార్ల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండబత్తుల వెంకన్న పోపా జిల్లా అధ్యక్షులు బుదారపు . శ్రీనివాస్ పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబత్తుల రవికుమార్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు బాల్య శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్, కస్తూరి వెంకన్న, కొండబత్తిని రమేష్, రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదివాసి బిడ్డ ఉకే శిరీష ను హత్య చేసి అత్యాచారం జరిపిన కామాంధుడుని కఠినంగా శిక్షించాలి.

## తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

పట్టణంలోని కొమరం భీం విగ్రహం ఎదుట గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో దళిత గిరిజన ప్రజా విద్యార్థిసంఘాలు మహిళా సంఘాలు హైదరాబాద్ తుక్కుగూడలోని ప్రైవేటు హాస్పటల్ లో నర్సుగా పనిచేస్తున్న గిరిజన ఆదివాసి బిడ్డపై క్రూర మృగంగా సమీప మెకానిక్ షాపులో పనిచేస్తున్న బీహార్ కు చెందిన సైనా ఉల్లా ఖాన్ ఒంటరిగా ఉన్న శిరీష రూమ్ లోకి ప్రవేశించి ఆమెపై అత్యాచారం జరిపి బలవంతంగా కొట్టడం క్రూరంగా హత్య చేసి మానభంగం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జీవనోపాధి కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి పరిది లోని చెవిటి గూడెం నుంచి తుక్కుగూడలొని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ



ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆమె మీద ఇలాంటి అత్యాచారం హత్యకుపాల్పడడం దురదృష్టకరమన్నారు. అతికిరాతకంగా అత్యాచారం కిరాతకంగా చంపిన నిందితుడిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సామ పాపన్న. ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వట్టం భాగ్యమ్మ. పోలేపాక వెంకన్న, భూర్క జయమ్మ వాసం జయసుధ గట్టి యాకలక్ష్మి చింత ధనలక్ష్మి అజ్మీర రామ్ కూమారి, సుజాత, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్, సాయికుమార్, దేవేందర్, కే సత్యనారాయణ తదితరులు పాల్గొని, శిరీష చిత్రపటానికి నివాళు లర్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏపీఆర్డీసీ కళాశాలకు 150ఫ్యాన్ల బహుకరణ

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘంఅలుమ్ని సభ్యులు 150 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, అల్యూమ్ని ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి, పి.వి. రమణ తో పాటు ఇతర పూర్వ విద్యార్థులు కలిసి ఈ ఫ్యాన్లను కళాశాలకు అందజేశారు.

విద్యార్థులు నివసించే వసతి గృహాల్లో ఫ్యాన్ల అవసరాన్ని గుర్తించి, పూర్వ విద్యార్థులు స్పందించి 150 ఫ్యాన్లను అందించడం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, “కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థులు తమ కళాశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం. విద్యార్థుల సౌకర్యార్థం 150ఫ్యాన్లను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమం” అని పేర్కొన్నారు.

అల్యూమ్ని సభ్యులు అందించిన సహకారం వల్ల విద్యార్థుల వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయని కళాశాల సిబ్బంది తెలిపారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధికి మరింత సహకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, అల్యూమ్ని సభ్యులు పాల్గొన్నారు.





ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,సెప్టెంబర్,02, 2026

www.trinetnews.com

# డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ గణేష్ ఉత్సవ సమతి నూతన కన్వీనర్‌గా శ్రీ తాడూరి గగన్ కుమార్ ఏన్నిక.


గణేష్ ఉత్సవ సమితి - 2026




ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌కు సంబంధించిన గణేష్ ఉత్సవ సమితి నూతన కన్వీనర్‌గా శ్రీ తాడూరి కిరణ్ కుమార్‌ను గణేష్ ఉత్సవ సమితి ఫౌండర్లు, మాజీ కన్వీనర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు ధార్మిక సంఘాల ప్రతినిధుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేయడం కోసం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఈరోజు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ (అడ్మిన్ ఎస్ఐ సుధాకర్) మరి డివిజన్ ఎస్ఐ అధికారులను కలిసి సమాచారం అందించడం జరిగింది.రాబోయే గణేష్ ఉత్సవ కార్యక్రమాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో మరియు సమన్వయంతో నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుండి సహాయ సహకారాలు అందించాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కోరారు.

అలాగే డివిజన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అవసరమైన సమాచారం, సూచనలు మరియు సహకారాన్ని సమితికి తెలియజేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది. పాల్గొన్నవారు : బి. పుల్లారెడ్డి, కె. రమేష్ యాదవ్, నీరుకొండ సతీష్,తాడూరిగగన్ కుమార్, జి. ఆదినారాయణ చౌదరి, రామ్ సాగర్ కిషోర్ చారి,జి నరసింహ చారి, ఎస్. ఉమేష్, ఏ.మహేష్, పి.ప్రణయ్ పి.ప్రవీణ్ మొదలైన వారు పాల్గొన్నారు

ఇట్లు,

తాడూరి గగన్ కుమార్ గణేష్ ఉత్సవ సమితి

డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ కన్వీనర్

# ఉకే శిరీష కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి








**-కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**
**-మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం**
**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు**

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

మహిళలపై జరుగుతున్న దాడులు, హింసను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు తీవ్రంగా విమర్శించారు.

మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆశా వర్కర్లు మౌనం పాటిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్ రెండు సంఘాల , ఆధ్వర్యంలో సీఐటీయూ మద్దతుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పిస్తామని చెప్పే ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం మహిళల భద్రతను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

ఊ కెశిరీష కుటుంబానికి వెంటనే కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మహిళలపై దాడులు జరిగిన ప్రతిసారి కేవలం ప్రకటనలు చేయడం కాకుండా, దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షులు మాదాస్ అఖిల్. మహిళలు, ఆశా వర్కర్లు, లీలా. విజయ. స్వరూప. అంగన్వాడీ టీచర్స్. రమణ. శ్యామల. రాణి. అన్నపూర్ణ. కార్మికులు భయపడకుండా పనిచేసే పరిస్థితులను ప్రభుత్వం కల్పించాలని కోరారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సీఐటీయూ అండగా ఉంటుందని, మహిళలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పద్మశాలి జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026

నర్సింహులపేట(సెప్టెంబర్ 01)మండల కేంద్రంలో నిర్వహించిన పద్మశాలి సంఘం జనరల్ బాడీ సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం సంఘం అభివృద్ధి, పద్మశాలి సమాజ సంక్షేమం, ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు.

ప్రభుత్వం తరఫున పద్మశాలి సమాజానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తెలిపారు.




ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

# నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యంను మర్యాద పూర్వకంగా కలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిల్మ్, టీవీ,థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు సినిమా దర్శకుడు వి సముద్ర.

ట్రైనెట్ న్యూస్ 01 ఆగస్ట్ 2026



ప్రముఖ సినిమా దర్శకుడు మరియు ఏపీ ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వి సముద్ర మంగళవారం 01-09-2026 ఉదయం 11 గంటలకు చిలకలూరిపేట నవతరం పార్టీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యంతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.చిలకలూరిపేట నియోజకవర్గంకు చెందిన ప్రముఖులు మరియు సింహరాశి, టైగర్ హరిశ్చంద్ర ప్రసాద్, శివరామరాజు, పంచాక్షరీ వంటి విజయవంతం అయిన అనేక సినిమాలకు దర్శకత్వం వహించిన సముద్రను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పదవికి ఎంపిక చేయడం గర్వకారణం అన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించి ప్రభుత్వం ద్వారా సినిమా రంగానికి సేవలు అందిస్తున్న వి సముద్ర ను రావు సుబ్రహ్మణ్యం అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో సినిమా, నాటక రంగం అభివృద్ధికి కృషి చేయాలని వి సముద్ర కు పలు సూచనలు చేశారు.

# వెలుగుగుట్టపై రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ..

**- ఐలా అధికారులతో చర్చించి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి..**
**- ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని సూచన..**





నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:
హబ్సిగూడ వెలుగుగుట్ట ప్రాంతంలో రామాలయ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవ తీసుకున్నారు. రామాలయ నిర్మాణానికి సంబంధించిన గేటు, ఇతర నిర్మాణాలను ఐలా అధికారులు తొలగించడంతో స్థానికంగా నెలకొన్న పరిస్థితిపై ఎమ్మెల్యే స్పందించారు. స్వయంగా వెలుగుగుట్ట ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఐలా అధికారులను కలిసి రామాలయ నిర్మాణాన్ని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఆలయ నిర్మాణం స్థానిక ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మిక భావోద్వేగాలతో ముడిపడి ఉన్నందున వారి మనోభావాలనుగౌరవిస్తూసమస్యను సానుకూలంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి ఐలా అధికారులు సానుకూలంగా స్పందించి,రామాలయ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల విశ్వాసాలు, ఆధ్యాత్మిక భావాలకు గౌరవం కల్పిస్తూ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన వారి కోసం వెతికి.. కుటుంబాల చెంతకు చేర్చిన పోలీసులు..

**ఆశ్రయం కల్పించి ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు..**
**పత్రికల్లో వచ్చిన ఫొటోలతో కుటుంబ సభ్యుల గుర్తింపు..**






**చిలకలగూడ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు వృద్ధ మహిళలకు చిలకలగూడ పోలీసులు అండగా నిలిచారు. తప్పిపోయిన వారిని కేవలం గుర్తించడమే కాకుండా, వారి కుటుంబ సభ్యుల చెంతకు క్షేమంగా చేర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆగస్టు 31న చిలకలగూడ పోలీసుల పరిధిలో కనిపించిన బాలమణి, గోవిందమ్మలను ముందుగా డ్రీమ్ ఇండియా హోమ్‌లో ఆశ్రయం కల్పించారు. అనంతరం వారి వివరాలు, ఫొటోల ఆధారంగా కుటుంబ సభ్యుల కోసం పోలీసులు ఆరా తీశారు. పోలీసుల ప్రయత్నాలకు ఫలితం దక్కింది. గోవిందమ్మ కుటుంబ సభ్యులు సమాచారం అందుకుని పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆమెను గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. మరోవైపు వికారాబాద్ కు చెందిన బాలమణి ఫొటోను పత్రికల్లో చూసిన కుటుంబ సభ్యులు చిలకలగూడ పోలీసులను సంప్రదించారు. వివరాలను పరిశీలించి గుర్తింపును నిర్ధారించిన పోలీసులు డ్రీమ్ ఇండియా హోమ్ నుంచి బాలమణిని తీసుకొచ్చి ఆమె బంధువులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ వలిశెట్టి రామకృష్ణ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి ఇద్దరు మహిళలు తిరిగి తమ కుటుంబాలను చేరుకునేలా చర్యలు చేపట్టారు. ఎన్నో ఆందోళనల తర్వాత తమ వారిని సురక్షితంగా తిరిగి చూసుకున్న కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనలో చిలకలగూడ పోలీసులు చూపిన చొరవ, ఆప్యాయతకు స్థానికుల నుంచి అభినందనలు వ్యక్తమయ్యాయి.

# దళిత బంధు పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలి..

**మూడు సంవత్సరాలుగా నిధులు నిలిచిపోయాయి: దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డా. బుషిపాక గణేశ్..**
**ఫ్రీజింగ్ ఎత్తివేసి గ్రౌండింగ్ పూర్తి చేసి రూ.10 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్..**




తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:
రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డా. బుషిపాక గణేశ్ ఆధ్వర్యంలో మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు చెందిన దళిత బంధు లబ్ధిదారులు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బుషిపాక గణేశ్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రెండో విడతలో భాగంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.3 లక్షలు జమ చేసిన అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కలెక్టర్లు బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని తెలిపారు. రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని రాష్ట్ర కార్పొరేషన్ ఎండీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు నిధులు పూర్తిస్థాయిలో విడుదల కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా దళిత బంధు నిధుల సమస్య పరిష్కారం కాలేదని, దీంతో లబ్ధిదారుల కుటుంబాలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే బ్యాంకు ఖాతాలపై ఉన్న ఫ్రీజింగ్‌ను ఎత్తివేసి, గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసి ప్రతి లబ్ధిదారుడి ఖాతాలో మిగిలిన రూ.10 లక్షల దళిత బంధు నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్ తో పాటు దళిత బంధు లబ్ధిదారులు జిల్లా శివాజీ, జక్కుల గిరిబాబు, ఇటీకాల అంజన్న, చేడే సైదులు, బాలెంల నరేందర్, శ్రీరామ్‌ల ప్రదీప్, బుషిపాక సంజీవ, బట్ట చిన్న వెంకన్న, మంద విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మాణికేశ్వరి నగర్ లో ఎస్ఐఆర్ ఫేజ్--2 హెల్ప్ డెస్క్ ఏర్పాటు..

**ఓటర్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కేంద్రం..**
**బీఎల్ఏ ల పనితీరును పరిశీలించి అవగాహన కల్పించిన గండికోట కుమార్..**




తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:
ఎస్ఐఆర్ రెండో దశ (ఫేజ్--2) ప్రక్రియలో భాగంగా సీతాఫల్మండి డివిజన్ పరిధిలోని మాణికేశ్వరి నగర్ లో డీసీసీ ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్, అసెంబ్లీ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్ కుమార్, ఆదేశాల మేరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు గండికోట కుమార్ వెల్లడించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉన్న ఓటర్లు హెల్ప్ డెస్క్ ను సంప్రదించి సహాయం పొందాలని కోరారు. అదేవిధంగా బీఎల్ఏల పనితీరును పరిశీలించి, ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియపై వారికి అవసరమైన అవగాహన కల్పించినట్లు గండికోట కుమార్ తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సులభతరం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు..

**నల్గొండకు వెళ్లకుండా మరోసారి బీజేపీ చీఫ్ హౌస్ అరెస్ట్..**
**బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడిని ఖండించిన రాంచందర్‌రావు..**







తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:
తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాం చందర్ రావును పోలీసులు మరోసారి హౌస్ అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ఆయనను పరామర్శించేందుకు బీజేపీ చీఫ్ నల్గొండ వెళ్లకుండా ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు రాం చందర్ రావు ను తార్నాకలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల చర్యను రాం చందర్ రావు తీవ్రంగా ఖండించారు. వారం రోజుల్లోనే తనను రెండోసారి హౌస్ అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. గతంలో విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న సమయంలో వారిని కలవకుండా తనను అడ్డుకున్నారని, ఇప్పుడు పార్టీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు వెళ్లకుండా నిరోధించారని పేర్కొన్నారు.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థాగతంగా అణచివేస్తుందని రాం చందర్ రావు విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు, రాజకీయ దాడులకు గురైన బాధితులకు అండగా నిలవకుండా పోలీసు ఆంక్షలు విధించడం సరికాదన్నారు. ఒక చేతిలో రాజ్యాంగాన్ని ప్రదర్శిస్తూ, అధికారంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల సర్వేలో భాగంగా గ్రామసభ నిర్వహణ

**నల్లగొండ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 1 :**
మంగళవారం ఉదయం. 10.00 గంటలకు అమ్మనబోలు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఓటర్ల ఎస్ ఐ ఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ గౌరవ గ్రామ సర్పంచ్ శ్రీ కొంపెల్లి సైదులు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నార్కట్ పల్లి మండలం తహసిల్దార్ గారు హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఐ ఆర్ సర్వేలో నోటీసులు వచ్చిన ఓటర్లకు సంబంధించిన ధ్రువపత్రాలు సమర్పించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గారు మరియు వార్డ్ మెంబర్లు గ్రామ కార్యదర్శి బి ఎల్ ఓ ల సూపర్వైజర్ సార్ గ్రామ జి పి ఓ సార్ మరియు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు ఇతర మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ



యువకులు మహిళా సంఘాల సభ్యులు నోటీసులు వచ్చిన ఓటర్లు మరియు గ్రామ ప్రజలు మరియు బి ఎల్ ఓ లు మరియు బి ఎల్ ఏ లుపాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# రాహుల్ గాంధీ పై నమోదు చేసిన కేసును వెంటనే రద్దు చేయాలి



**హైదరాబాద్, అంబర్ పేట్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
ఉత్తరాఖండ్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అట్రాసిటీ కేసును వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడు వి . హనుమంత రావు డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను నిరసిస్తూ.. అంబర్ పేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా

**హనుమంతరావు మాట్లాడుతూ..**
దళితులపై కులవివక్ష, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని కేంద్ర ప్రభుత్వం అణిచివేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆర్ లక్ష్మణ్ యాదవ్, ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, దిలీప్ కుమార్ నేత తదితరులు పాల్గొన్నారు

# పాత పెన్షన్ విధానాని వెంటనే అమలు చేయాలి
# ప్రభుత్వ సిటీ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల నిరసన



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1: సిపీస్**
విద్రోహ దినం సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాలలో అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పెన్షన్ ఎంతో కీలకమని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాని వెంటనే అమలు చేయాలని అధ్యాపకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ జీవితంలో ఎన్నో సంవత్సరాలు ప్రభుత్వ సేవకు అంకితం చేసిన అనంతరం పదవీ విరమణ సమయంలో ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. పెన్షన్ అనేది కేవలం ఒక ఆర్థిక ప్రయోజనం కాదని, ఉద్యోగి భవిష్యత్ భద్రతకు సంబంధించిన హక్కు అని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ అంజన్ కుమార్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సిపిఎస్ విధానంపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అధ్యాపకులు హెచ్చరించారు.

# హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 1: జూబ్లీహిల్స్ డివిజన్లో మీటింగ్
# ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా సెక్రెటరీ రాజేందర్ యాదవ్





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1: సిపీస్**
సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డిసిసి ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కార్మిక నగర్ డివిజన్ కి అబ్జర్వర్ గా సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారు ఈరోజు జూబ్లీహిల్స్ డివిజన్ లోBoothnumbers( 180,181,179,178,186,189, 150,151,196,110,111,112,113,114,115,116,93 ,95,97,98)సందర్శించారు SIR గురించి ఓటరికి ఓటు ప్రముఖ్యత ఓటు ప్రతి ఒకరి హక్కు గురించి వారి సలహాలు సూచనలు పై తెలియచేయండి జరిగింది.ఈ కార్యక్రమం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్మికనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అందాలు సాబీర్, విజయ్, రాములు రోషి రెడ్డి కాంగ్రెస్ అందరు పాల్గొన్నారు.

# ప్రకాశ్‌నగర్‌లో వైభవంగా మంగళగౌరీ పూజ

**హైదరాబాద్, ప్రకాశ్‌నగర్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 1 :**
ప్రకాశ్‌నగర్‌లో లాస్య, రాఘవ దంపతుల నివాసంలో మంగళగౌరీ పూజ భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. రాధిక, సారిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి లాస్య--రాఘవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సందడితో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.





## బుధవారం పలు ఆర్టీసీ సర్వీసులు రద్దు డి ఎం జీవిసత్యనారాయణ

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 1 :**
01సెప్టెంబరు2026 : బుధవారం అనకాపల్లి జిల్లా, పాయకరావుపేటలో జరగబోయే, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు ఆర్టిసి బస్సులు కేటాయించారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం డిపో పరిధిలోని 25 సాధారణ బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసినట్లు డిపో మేనేజర్ జీవి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రయాణికులు అత్యవసరమైతే తప్ప , తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. అత్యవసరంగా ప్రయాణించే ప్రయాణికులు, ముందస్తుగా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాటు చేసుకుని, ఆర్టీసీకి సహకరించవలసిందిగా కోరుతున్నానని , ఆర్టీసీ డిఎం జీవి సత్యనారాయణ తెలియజేశారు.




# కలకోటలో నూతన విద్యుత్ కార్యాలయం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 1:**
కలకోటలో నూతన విద్యుత్ కార్యాలయం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆదివారం, ఆగస్టు 30:- మండలంలోని కలకోట గ్రామంలో టీజీఎన్‌పీడీసీఎల్ సెక్షన్ నూతన విద్యుత్ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి



వస్తాయని తెలిపారు.వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ వరంగల్ ఈ శ్రీనివాసచారి ఎస్సీ ఖమ్మం, బి శ్రీనివాసరావు డి ఈ ఆఫ్ మధిర, వై ఈ ఆనంద్ కుమార్ ఏ డి ఈ బోనకల్, చీఫ్ ఇంజనీర్ బి అశోక్, గ్రామ సర్పంచ్ అనిత, జి మోహన్ ఏ ఈ కలకోట, టి మనోహర్ బోనకల్ ఏఈ, జి నరసింహారెడ్డి ఎల్ ఐ కలకోట, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సెప్టెంబర్ 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన

**నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన**
**సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు**
**చేపడతామని కేంద్ర మంత్రి హామీ**
**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ**

**భద్రాద్రి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 1 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి



అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికిఅవసరమైనసాంకేతికసాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు.
“భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు” అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# సికింద్రాబాద్ న్యూ క్లబ్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు

**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని న్యూ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కమిటీ సభ్యులు మంగళవారం పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ఎమ్మెల్యేశ్రీగణేష్‌నుమర్యాదపూర్వ కంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నోముల ప్రకాశ్ రావుతో పాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు. నూతన కార్యవర్గానికి



శుభాకాంక్షలు తెలియజేస్తూ, న్యూ క్లబ్ అభివృద్ధితో పాటుసభ్యులసంక్షేమానికికమిటీసమర్థవంతంగాప నిచేయాలని ఆకాంక్షించారు.
క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా, పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. న్యూ క్లబ్ అభివృద్ధికి భవిష్యత్తులో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో న్యూ క్లబ్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న
# కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీమంత్రి,

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 1:**
బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. పీజు రీ యంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలని కోరుతూ మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బాదీవూ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా వచ్చి వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయం వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడవద్దనే ఆలోచనతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పీజు రీ యంబర్స్ మెంట్ ను తీసుకొచ్చారని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో స్కాలర్ షిప్ లు, ఫీజు రీ యంబర్స్ లు చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన






తర్వాత సుమారు 11 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించని కారణంగా చదువు పూర్తయిన విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్ లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులే కాకుండా వారి తల్లిదండ్రులు కూడా మానసికంగా ఆందోళన చెందుతున్నారని అన్నారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే పోరాటాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా ఈ నెల 7 వ తేదీ నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో వత్తిడి తీసుకొస్తామని చెప్పారు. విద్యార్థులు ఐక్య పోరాటాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని గుర్తించాలని పిలుపునిచ్చారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ విషయంలో జెన్ జీ లు నిర్వహించిన ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం వనికిపోయిందని, కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని చెప్పారు. అదే స్పూర్తితో విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన వారిలో బాదీవూ నాయకులు బాలు, అభినయ్, గౌతమ్, రేవంత్ తదితరులు ఉన్నారు

# వన మహోత్సవంలో ఆర్యవైశ్యుల సందడి

**హాలియా, ట్రైనెట్ న్యూస్:**
అనుముల మండల ఆర్యవైశ్య సంఘం, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆటపాటలు, నృత్యాలు, చిన్నారుల ఆటలు, మహిళల కోలాటాలు, యువకుల సందడితో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ పసందైన విందు ఏర్పాటు చేశారు.
వన మహోత్సవం అనంతరం నూతనంగా ఎన్నికైన అనుముల మండల ఆర్యవైశ్య సంఘం, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం, అనుముల మండల యువజన సంఘం, హాలియా పట్టణ యువజన సంఘం కార్యవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతన కార్యవర్గాలతో జిల్లా అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు.
అనుముల మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోలా సైదులు, ప్రధాన కార్యదర్శిగా కొండూరు గణేష్, కోశాధికారిగా కట్ట మనోహర్ ప్రమాణ స్వీకారం చేశారు.
హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మంచుకొండ ప్రభాకర్, కార్యదర్శిగా మంచుకొండ శ్రీను, కోశాధికారిగా ఆకీ నాగరాజు బాధ్యతలు స్వీకరించారు.అనుముల మండల యువజన సంఘం అధ్యక్షులుగా బచ్చు వెంకన్న, కార్యదర్శిగా సముద్రాల అరవింద్, కోశాధికారిగా తేలప్రోలు





ఉదయ్ కుమార్ ప్రమాణం చేశారు. హాలియా పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా బచ్చు సతీష్, కార్యదర్శిగా గందే మహేష్, కోశాధికారిగా ఊరె వినోద్ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి లక్ష్మీశెట్టి శ్రీనివాస్, కోశాధికారి జైనాల వెంకటేశ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి తేలుకుంట్ల జానయ్య, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, గుండా నాగరాజు, నల్లగొండ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు వజ్రతేజ, రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ చైర్మన్ చిట్టిప్రోలు యాదగిరి, అనుముల





మండల ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, మిట్టపల్లి వాసులు, చీదల్ల లింగయ్య, హాలియా పట్టణ గౌరవ అధ్యక్షులు కొత్తమాసు శ్రీనివాస్ మరియు గౌరవ సలహాదారులు కొత్తమాసు కృష్ణమూర్తి, తేలప్రోలు శేఖర్, పాంపాటి శ్రీను, వెంపటి శ్రీను, పాంపాటి పాండయ్య, సముద్రాల శ్రీను, వీరమల్ల శ్రీను, కొండూరు శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.
వన మహోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

12

బుధవారం,సెప్టెంబర్,02, 2026
www.trinetnews.com


## బిజెపి సాంస్కృతిక విభాగం సభ్యురాలిగా డా. బోనాల కిరణ్మయి ఎన్నిక



**హైదరాబాద్, రవీంద్ర భారతి ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగంమేడ్చల్, మల్కాజిగిరి జిల్లా రాష్ట్ర సాంస్కృతిక విభాగం సభ్యురాలిగా డా. బోనాల కిరణ్మయి ఎన్నికైయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపి సంస్కృతికబోనాల కిరణ్మయి చేస్తున్న సేవలకు గుర్తింపుకు గాను సంస్కృతిక రంగంలో అవకాశం కల్పించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంస్కృతిక రంగానికి పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. డా. బోనాల కిరణ్మయి మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో బీజేపీ పార్టీ సంస్కృతిక విభాగంలో అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయడానికి మరింత కృషి చేస్తానన్నారు. తనకు పార్టీలో పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు , సంస్కృత విభాగం కన్వీనర్ బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నాగుపురం రాజమౌళి గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## "రాగాల పల్లకిలో కోయిలమ్మ..." ఘనంగా సూర్యచంద్ర మెలోడీస్







**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 1:**
ప్రముఖ సంస్కృతిక సంస్థ 'సూర్యచంద్ర మెలోడీస్' ఆధ్వర్యంలో రాగాల పల్లకిలో కోయిలమ్మ..." పేరిట 39వ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా లలిత కళావేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర గాయకులు శ్రీపాద సత్యం కులకర్ణి ఆధ్వర్యంలో గాయని గాయకులు ఆలపించిన గానగంధర్వుడు డా. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం సుమధుర సినీ గీతాలు అలరించాయి.

## తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి







**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 1:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, కల్పన కళా నికేతన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి. నారాయణరెడ్డి జ్ఞాపకార్థం 'తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి ' శ్రీ త్యాగరాయగానసభ కళా మారుతి కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది, కళాబంధు, కళాపోషకులు నాగేందర్, వంశీకృష్ణ ప్రతాప్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త,అయోధ్య రామయ్య లోకం కృష్ణయ్య కర్నాటి నాగభూషణం , రమేష్‌గౌడ్ పాల్గొన్నారు. సభకు ముందు దొంతి జంగయ్య గౌడ్ నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన డా. మురళీమోహన్, ప్రదీప్ చంద్ర, కె. సుధారెడ్డి, సి.హెచ్. జంగయ్య, ఎన్. రామ్మూర్తి, సి. కామేశ్వరి, ముల్లాడి ఉష , జ్యోత్స్న, రజని, తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అన్నవరంలో ఈనెల 4వ తేదీ శుక్రవారం సామూహిక వరలక్ష్మివ్రతాలు.

## --ప్రచారం చేపట్టిన సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు..



ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలలో పాల్గొనాలని భక్తులకు పిలుపు

**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్ 1:**
:అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈ ఓ నల్లశీ సూర్యచక్రధర్రావు, చైర్మన్ ఐ వి రోహిత్, పాలకమండలి ఆదేశాల మేరకు అన్నవరం దేవస్థానంలో సెప్టెంబర్ నాలుగో తారీఖు శుక్రవారం ఉదయం7 గంటలకు ఉచిత సామాజిక వరలక్ష్మి దేవి వ్రతములు చేపట్టనున్నారని సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు తెలిపారు.ఈ సందర్భంగా యర్రవరం కొత్త యర్రవరం, లింగవరశీ కాలనీ.ఏలేశ్వరం లింగంపర్తి బద్రవరం,పేరవరం, పెద్దనాపల్లి, తదితర గ్రామాలలో అన్నవరం దేవస్థానంలో చేపట్టే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాల కరపత్రాలను ఆయా గ్రామాలలో భక్తులకు అందించి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కృష్ణ బాబు మాట్లాడుతూ దేవస్థానం మహిళా భక్తులకి ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వరలక్ష్మి దేవి వ్రతం పూజ చేసుకునే అవకాశం అన్నవరం దేవస్థానం కల్పించిందని, భక్తులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలనికోరారు వ్రత పూజా సామగ్రి కొబ్బరికాయ,

అరటిపళ్ళు, విడిపువ్వులు, వారే తెచ్చుకోవాలని, మిగిలిన వరలక్ష్మి దేవి పూజ సామాన్లు దేవస్థానం వారు ఉచితంగా ఏర్పాటు చేస్తారని తెలిపారు, వ్రత పూజ అనంతరం సత్యనారాయణస్వామి వారిని అమ్మవారిని
శ్రీ శ్రీ సీతరామచంద్ర స్వామిని వనదుర్గమ్మ తల్లిని దర్శించుకుని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని, స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించి తిరిగి వారివారి ప్రాంతాలకు వెళ్లాలని ఆకాంక్షించారు.









## గవర్నర్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్‌కు గోల్డ్ మెడల్

**.రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ ను అందుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్.**




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం లో గౌ. రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ప్రతిష్టాత్మకమైన గోల్డ్ మెడల్ అవార్డును పురస్కారాన్ని స్వీకరించారు.
2025-2026 ఆర్థిక సంవత్సరంలో సభ్యత్వ నమోదు మరియు విరాళాల సేకరణలో కనబరిచిన అత్యుత్తమ ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ వారు ఎంపికయ్యారు.
సమాజ సేవా కార్యక్రమాలు, రెడ్ క్రాస్ నిర్వహణలో విశేష కృషి చేశారని కాకినాడ జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా గవర్నర్ అభినందించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ ఘనత సాధించడం పట్ల కాకినాడ జిల్లా ప్రజలు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ తమ శు భాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో 18వేల గణపతి పందిళ్లు ముస్తాబవుతున్నాయి

## నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
కాకినాడ జిల్లాలో వాడ వాడలా వినాయక చవితి సందర్భంగా 3 నుండి 12 అడుగుల విగ్రహాలు 8వేల వరకు ఏర్పాటవుతున్నా యని 18 వేల చవితి పందిళ్లు ముస్తాబు కానున్నాయని ఇప్పటికే 80 శాతం రాట ము హుర్తం పనులు జరిగాయని గణేశ ఉత్సవ సమితి జిల్లా ఆహ్వాన కమిటీ గౌరవ అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణ పరిధిలో సూర్యారావుపేట సముద్ర తీరం నందు జిల్లా స్థాయి నుండి 1,200 భారీ విగ్రహాలు ఇక్కడ పెద్ద ఎత్తున నిమజ్జనం చేసే నిర్వాహణ జరుగుతుందన్నా రు. సిటీ లోని జగన్నాధపురం రెండు వంతెనల నడుమ వినాయక సాగర్ లో 3 అడుగుల లోపు విగ్రహాలు 400 వరకు నిమజ్జనం చేస్తారన్నారు.గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ వన్ టౌన్ జెట్టీల వద్ద భారీ విగ్రహాలు 300 వరకు నిమజ్జనం చేసే అవకాశం వుందన్నారు. చొల్లంగి (చిన్నకాశీ) రేవుకి పరిసర గ్రామాల నుండి 100 విగ్రహాలు తరలి రావడం జరుగుతుందన్నారు. వీటిలో 30 విగ్రహాలు భారీగా వుంటాయ న్నారు. సామర్లకోట కెనాల్ వద్ద 600 విగ్రహాలు నిమజ్జనం జరిగే వీలుందన్నారు. వీటిలో అతి భారీ విగ్రహాలు 50 వరకు వుంటాయన్నారు. పిఠాపురం పరిసర గ్రామాల ఏరియా సముద్ర తీరంలో ఈ ఏడాది ఎక్కువగా 800 విగ్రహాలు నిమజ్జనం జరిగే వీలుందన్నారు. వీటిలో భారీ



విగ్రహాలుఎక్కువగావుంటాయన్నారు. జగ్గంపేట ప్రత్తిపాడు నియోజక వర్గ గ్రామప్రాంతాల్లో 200 విగ్రహాలు నెలకొల్పుతున్నార న్నారు. తుని ఏరియాలో 300 విగ్రహాలు వుండగా 126 భారీ విగ్రహాలు ఏర్పాటవుతున్న సమాచారం వుందన్నారు.





ఈ సందర్భంగా సమితి జిల్లా ఆహ్వాన కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు రంభాల వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ అధ్యక్షతన చవితి ఉత్సవ నిర్వాహకులతో వినాయక చవితి పూజ అనంతరం సమావేశం నిర్వహించి నిమజ్జనం నిర్వాహణ కోసం సంఘీభావం కల్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ముఖ్య రేవు వద్ద గజ ఈతగాళ్లు క్రేన్లు ఫ్లడ్ లైట్లు వైద్య శిబిరం అంబులెన్స్ ట్రాఫిక్ నిర్వాహణ శాంతి భద్రతల పర్యవేక్షణ మరింతగా వుంచాల ని జిల్లా కార్యదర్శి మేళం త్రినాథ రావు కోరారు. గణపతి నవరాత్రి నిర్వహించే ప్రతి ఒక్కరికీ మరియు ఉత్సవాలు చేపడుతున్న కమిటీల సభ్యులం దరికీ ప్రతి గ్రామానికి వచ్చి అభినందన పత్రం అందిస్తామని ఉపాధ్యక్షుడు కోలా ఎల్లారావు చిలుకూరి మనోజ్ కుమార్ సరగడ రాంబాబు రెడ్డి తెలిపారు. గణపతి మహిళా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 14నుండి 22 వరకు సిటీ వినాయక సాగర్ లో 23 న రూరల్ తీరంలో కోటి వత్తుల గంగా హారతి జరుగుతుందని చామర్తి నాగమణి పితాని లీలావతి సత్య విజయలక్ష్మి పద్మావతి పేర్కొన్నారు.

## ఆదర్శ్ లో 'ఏఐ' అడుగులు

## అత్యాధునిక ఏఐ హబ్‌ను ప్రారంభించిన చైర్మన్ బుర్రా అనుబాబు

**కాగ్నిటో ఇన్‌సైట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ..**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
గొల్లప్రోలు, సెప్టెంబర్ 1, యజ్ఞ న్యూస్ : భవిష్యత్ సాంకేతిక అవసరాలకు విద్యార్థులను సిద్ధం చేసే దిశగా ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో అత్యాధునిక ఏఐ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటైంది. కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబుఈహబ్‌నుమంగళవారంకళాశాల లో ప్రారంభించారు. కృత్రిమ మేధస్సు రంగంలో రోజురోజుకూ పెరుగుతున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించడమే హబ్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ప్రముఖ సాంకేతిక




సంస్థ కాగ్నిటో ఇన్‌సైట్స్ ఆధ్వర్యంలో హబ్ నిర్వహణ సాగనుంది. సంస్థ సీఈవో వి.అనిత, సీటీఓ డాక్టర్ యల్లా వెంకట్, డైరెక్టర్ డాక్టర్ సూరిబాబుఆధ్వర్యంలోఏఐహబ్ కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఏఐ, ఆధునిక సాంకేతికతలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ హబ్ ద్వారా విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్పథం, సృజనాత్మకత పెంపొందడంతో పాటు పరిశ్రమ




అవసరాలకుఅనుగుణమైనప్రాక్టికల్‌పరిజ్ఞానంఅం దుతుందని చైర్మన్ బుర్రా అనుబాబు పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవిఎన్ రాజశేఖర్, కళాశాల యాజమాన్యం, టిపిఓ ప్రేమ్ బోస్కో,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్‌ఐసీ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 1:**
ఎల్‌ఐసీ కార్యాలయంలో ఎల్‌ఐసీ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.
బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత ఎల్‌ఐసీ నిగమ్ గీత్ ఆలపించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ పాలసీదారులకు ఎల్‌ఐసీ అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ప్రపంచంలోనే ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఎల్‌ఐసీ మూడో స్థానంలో ఉందని తెలిపారు.
బ్రాంచ్ మేనేజర్ డి.ఎస్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ 1956 సెప్టెంబర్ 1న సుమారు రూ.5 కోట్లతో ప్రారంభమైన ఎల్‌ఐసీ సంస్థ



దినదినాభివృద్ధిచెందుతూ ప్రస్తుతం రూ.59.03 లక్షల కోట్ల నికర ఆస్తులు కలిగి ఉందన్నారు. సుమారు 30 కోట్ల మంది పాలసీదారులతో, భారత మార్కెట్‌లో 65.16 శాతం వాటాతో, డెత్ క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో 99.44 శాతం సాధిస్తూ దేశబీమారంగంలోఅగ్రగామిగా కొనసాగు తోందన్నారు.ఎల్‌ఐసీ ఆవిర్భావ వారోత్సవాలను ఏడురోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులుఅందజేస్తామనిచెప్పారు.
కార్యక్రమంలో అధికారులు కె. పోతురాజు, పి.టి.మారయ్య, ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కె. మురళీకృష్ణ ప్రసాద్, సెక్రటరీ జి. రాధాకృష్ణ,జాయింట్‌సెక్రటరీఎం సత్యనారాయణ, ట్రెజరర్ లీలా కృష్ణ, డెవలప్‌మెంట్ ఆఫీసర్ చంద్రమౌళి, కార్యాలయ సిబ్బంది, ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ నాగరపు నాగరాజు,చోడిశెట్టిగుప్తా, కరిబండినాగేశ్వరరావు, పడమటి నాగేశ్వరరావు, కరిబండి విష్ణు, మసిముక్కుల రామకృష్ణ, కె. రామకృష్ణ, టి. సుబ్రమణ్యం, జీఎంఆర్ బాబ్జి, మెప్పెల్లి జయరాజు తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136